జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 136 విశాఖపట్నం | శనివారం 30 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

# సకాలంలో ప్రాజెక్టులు పూర్తి కావాలి

## ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి



**అమరావతి, జనవరి 29 (ప్రజాపాలన) :** నిర్ధేశించుకున్న లక్ష్యాలలోగా ప్రాజెక్టులు పూర్తి కావాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సకాలంలో పోలవరం పూర్తి చేయాల్సిందేనని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై సీఎం వైఎస్ జగన్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటి దశలో ప్రాధాన్యతా ప్రాజెక్టుల కింద నిర్ధేశించుకున్న పోలవరం సహా నెల్లూరు బ్యారేజీ, సంగం బ్యారేజీ, వెలిగొండ, వంశధార, అవుకు టన్నెల్ తదితర ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పోలవరానికి సంబంధించి ప్రతి పనిలో కూడా ప్రాధాన్యత నిర్ధారించుకుని ముందుకు సాగాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. రెండో విడత ప్రాధాన్యత ప్రాజెక్ట్‌ల కార్యాచరణ సిద్ధం చేయాలని, దీనిలో భాగంగా ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపైనా దృష్టిపెట్టండని అధికారులను సీఎం ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలలోపు పనులు జరుగుతున్న తీరుపైనా సీఎం సమీక్షించి.. ప్రాధాన్యతా ప్రాజెక్టులు, సకాలంలో వాటిని పూర్తి చేయడంపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చదవండి: ఇళ్ల నిర్మాణంపై ఏపీ సర్కార్ కీలక ఉత్తర్వులు.. సహాయ పునరావాస కార్యక్రమాలపైనా అధికారులతో సీఎం సమీక్షించారు. నెల్లూరు, సంగం బ్యారేజీల పనుల పురోగతి, నెల్లూరు బ్యారేజీ సివిల్ వర్క్స్ పూర్తయ్యాయని అధికారులు సీఎంకు తెలిపారు. మార్చి 31లోగా గేట్ల బిగింపు పూర్తవుతుందని అన్నారు. ఏప్రిల్‌లో బ్యారేజీ ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సంగం బ్యారేజీకి సంబంధించి సివిల్ మేజర్ వర్క్స్ పూర్తయ్యాయని పేర్కొన్నారు. గేట్లకు సంబంధించిన సామగ్రి చేరిందని, పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. రెండు వారాల్లో గేట్ల బిగింపు ప్రారంభించి, మార్చి నెలాఖరు నాటికి పనులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామన్న అధికారులు వెల్లడించారు. ఈ సమావేశానికి నీటిపారుదలశాఖ మంత్రి అనిల్ కుమార్, నీటిపారుదలశాఖ కార్యదర్శి జే శ్యామలరావు, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**అవుకు టన్నెల్ పనుల పురోగతి**

అవుకు టన్నెల్‌లో లూజ్ సాయిల్ వల్ల క్లిష్టపరిస్థితులు ఏర్పడుతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఇప్పటికే రెండు టన్నెల్స్ నుంచి దాదాపు 14వేల క్యూసెక్కుల వరకూ నీటిని పంపించగలుగుతాన్నమని, మరో టన్నెల్‌లో 134 మీటర్ల తవ్వకం పనుల్లో వర్షాలు, లూజ్‌సాయిల్ కారణంగా

మిగతా 2లో..

# మాక్ అసెంబ్లీలో అద్భుత దృశ్యం

### దేశ చరిత్రలో ఒక ముఖ్యమంత్రిని చట్ట సభలోనే అరెస్ట్ చేయడం:కటికల శివ భాగ్యారావు



**విజయవాడ, జనవరి 29 (ప్రజా పాలన) :** దేశాభివృద్ధి కి బహుజనుల సమస్యలే ప్రధాన ఎజెండాగా రూపుదిద్దుకున్న మాక్ అసెంబ్లీని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. పూలే -అంబేద్కర్ రాజ్యాధికార సమితి (అంబేద్కర్ రాజనీతి మూవ్మెంట్) నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రిప్రజెంటేటివ్ ఎంఎల్‌ఏలుగా, ప్రత్యేక రిప్రజెంటేటివ్ ఎం.ఎల్.ఏ లుగా, రిప్రజెంటేటివ్ మంత్రులుగా, రిప్రజెంటేటివ్ ఎంఎల్‌సిలుగా సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ గా జె బి రాజు బహుజన, స్పీకర్ గా చైర్మన్ అంబేద్కర్ టీవీ కటికల శివ భాగ్యారావు, ముఖ్యమంత్రి గా గూడూరి సీతామహాలక్ష్మీ మరికొందరు నాయకులు మంత్రులుగా, ప్రతిపక్ష నాయకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదట అంబేద్కర్, పూలే,బుద్ధుడి చిత్ర పటాలకు పూల మాలలు వేసి,కరోనాతో మృతి చెందిన వారి కొరకు ఒక నిమిషం మౌనం పాటించి సభను ప్రారంభించారు.

గవర్నర్ ప్రసంగం:

గవర్నర్ జె బి రాజు తన ప్రసంగంలో బహుజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గతంలో ప్రభుత్వ ఆదాయాలు పెరిగినా బహుజనుల స్థితిగతులు మారలేదన్నారు. భూస్వాముల ఆదాయం పెరిగిందే తప్ప నిరుపేదల కష్టాలు తీరలేదన్నారు. బడ్జెట్ లో బి సి,ఎస్ సి,ఎస్ టి లకు నిధులు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి, ఫండ్స్ ను వేరేవాటికి కేటాయిస్తామని అన్నారు.

స్పీకర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపాల్సిందిగా ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతలను కోరారు. ముఖ్యమంత్రి సీతా మహాలక్ష్మి బహుజన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పూలే అంబేద్కర్ ఆశయ సాధనకు ఇది తొలి మెట్టు అన్నారు, ఆ దిశగా కార్యోన్ముఖుల్ని చేస్తున్న గవర్నర్ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు నర్సింహారావు, రమణలు ధన్యవాదాలు తెలిపిన వారిలో ఉన్నారు. స్పీకర్ మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వాతంత్ర్యం వచ్చిన దేశాలతో మన దేశ అభివృద్ధి ని పోల్చారు. ఈ మాక్ అసెంబ్లీ లో నిర్ణయించే తీర్మానాలు నిజమైన ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా ఉండాలన్నారు. ప్రజలకు కావల్సిన బిల్లులను ప్రవేశ పెట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. సభలో మొదటి బిల్లుగా రిప్రజెంటేటివ్ యాక్ట్ బిల్లును ముఖ్యమంత్రి సీతామహాలక్ష్మీ ప్రవేశ పెట్టారు. ఈ దేశంలో రిజర్వేషన్ల వలన దేశం వెనుకబడి పోయిందని చాలా మంది ప్రజలు బాధపడుతున్నారని గ్రహించి , ప్రతి కులానికి సమ న్యాయం జరగాలని ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. మన దేశ జనాభాలో ఉన్న అన్ని కులాల కు సమ న్యాయం చేస్తూ, మీరెంతో మీకంతే అనగా కులాల దామాషా ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించ వచ్చని అన్నారు.

మిగతా 2లో..

## ఏపీలో 1 నుంచి తెరుచుకోనున్న ప్రాథమిక పాఠశాలలు



**అమరావతి, జనవరి 29 (ప్రజా పాలన) :** ఏపీలో మరో రెండు రోజుల్లో ప్రాథమిక పాఠశాలలు సైతం తెరుచుకోనున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమలుపు సురేశ్ ఈ మేరకు శుక్రవారం ప్రకటన చేశారు. ఫిబ్రవరి నెల 1 నుంచి ప్రాథమిక పాఠశాలలు తెరవనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య, తరగతి గదుల ఆధారంగా పాఠశాలలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి తరగతి గదిలో 20 మంది విద్యార్థులకు మాత్రమే అనుమతిస్తామని మంత్రి తెలిపారు. కొవిడ్ నిబంధనలు పాటిస్తూ తరగతులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. గదులు సరిపడా లేనిచోట ప్రత్యామ్నాయ రోజుల్లో తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులంతా విధిగా పాఠశాలకు హాజరుకావాలన్న నిబంధనలేమీ లేదని, తల్లిదండ్రులు లిఖితపూర్వక హామీ ఇస్తేనే విద్యార్థులను పాఠశాలలకు అనుమతిస్తామని చెప్పారు.

# ప్రైవేట్ ట్రైన్స్ కోసం బిడ్స్ ఆహ్వానం



**న్యూఢిల్లీ, జనవరి 29 (ప్రజా పాలన) :** రైల్వే ప్రయాణికులకు తీపికబురు అందింది. కొత్త ట్రైన్స్ అవి కూడా ప్రైవేట్ ట్రైన్స్ అందుబాటులోకి రాబోతున్నాయి. ఆర్థిక సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈ ఏడాదిలోనే బిడ్స్ ప్రక్రియ పూర్తి కానుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ఆవిష్కరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబించే ఈ ఎకనమిక్ సర్వేలో పలు కీలక అంశాలు వెల్లడయ్యాయి. ఆర్థిక సర్వే ప్రైవేట్ ట్రైన్స్ అంశాన్ని కూడా ప్రస్తావించింది. ప్రైవేట్ ట్రైన్స్ కోసం బిడ్స్ ఆహ్వానం 2021 మే చివరకు పూర్తవుతుందని తెలిపింది. ప్రైవేట్ ట్రైన్స్ 2023-24 కల్లా అందుబాటులోకి రావొచ్చని ఆర్థిక శాఖ పేర్కొంది. అలాగే ఎయిర్ ట్రావెల్ 2021 ఆర్థిక సంవత్సరం తొలి నాళ్లలలోనే ప్రికోవిడ్ స్థాయికి చేరొచ్చని తెలిపింది. ఫార్మా రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అలాగే ఆర్అండ్‌డీ కోసం అధిక కేటాయింపులు జరపాల్సి ఉందని సూచించింది. డిజిటల్ హెల్త్ మిషన్ పూర్తి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే టెలీమెడిసిన్‌పై ఇన్వెస్ట్ చేయాల్సి ఉందని సూచించింది. అలాగే 2021-22 ఆర్థిక సంవత్సరంలో (2021 ఏప్రిల్ నుంచి

మిగతా 2లో..

# ప్రత్యేక హెూదా అంశాన్ని కూడా కేంద్ర బడ్జెట్‌లో స్థానం కల్పించాలి !



**న్యూఢిల్లీ, జనవరి 29 (ప్రజాపాలన) :** కేంద్ర జల శక్తి శాఖ అధికారులను కలిశానని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన పేర్కొన్నారు. జలశక్తి శాఖ కొత్త కార్యదర్శి పంకజ్ ను కలిసి పోలవరం ప్రాజెక్టు పూర్వాపరాలు వివరించానన్న ఆయన గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాటును వివరించానున్నారు. పునరావాసం, పరిహారం అంశాలపై చర్చించానని, పూర్తిస్థాయిలో ప్రాజెక్టు ఖర్చును కేంద్రం రీయింబర్స్ చేయాలని కోరానని అన్నారు. పౌర విమానయాన శాఖ అధికారులను కలిశామని, కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు విమానాశ్రయంలో కమర్షియల్ రాకపోకల పై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరానని అన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ ని నిన్న కలిశానని, అప్పర్ సీలేరు ప్రాజెక్టు రివర్స్ పంపింగ్

మిగతా 2లో..

# పాలకులకు చిత్తశుద్ధి ఏది??

- అంబేద్కర్ పేరుతో దళిత బహుజనుల సానుభూతి పొందుతున్న నేతలు.
- 72 ఎళ్ళ స్వాతంత్ర్య భారతంలో అంబెడ్కర్ పేరుతో ఒక్క సంక్షేమ పథకము లేదు.
- పాలకులలోనే కులవివక్షత, పేదోడికి న్యాయం జరిగేదెప్పుడు

**న్యూఢిల్లీ, జనవరి 29 (ప్రజాపాలన) :** కాంగ్రెస్ మొదటి ప్రధాన మంత్రి నెహ్రూ 16 సంవత్సరాలు పరిపా లించినా, అంబెడ్కర్ పేరు మీద ఏ ఒక్క పథకం ప్రకటించ లేదు. ఆ తర్వాత లాల్ బహుదూర్ శాస్త్రి సంవత్సరంన్నర కాలంలో కూడా అంబెడ్కర్ పేరుమీద ఏ ఒక్క పథకం ప్రకటించలేదు. ఆ తర్వాత నెహ్రూ కుమార్తె ఇందిరా గాంధీ 17 సంవత్సరాలు పరిపాలించి తన తండ్రి పేరుమీద, గాంధీపేరు మీద వేలకొలది పథకాలు, ప్రాజెక్టులు ప్రారంభించింది. అంబెడ్కర్ పేరు మీద ఏమీ చేయలేదు. జనతాపార్టీ 1977-1980 మధ్య మురార్జీ దేశాయ్, చరణ్ సింగ్ పరిపాలించారు. వారు కూడా అంబెడ్కర్ ను మరచి పోయారు. పైన పేర్కొన్న ప్రధానమంత్రులు ఎవ్వరూ కూడా అంబెడ్కర్ కు సముచిత స్థానం ఇవ్వలేదు. వీరెవ్వరూ అంబెడ్కర్ చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో పెట్టలేదు. అంబెడ్కర్ పేరు మీద ఒక పోస్టల్ స్టాంప్ గాని, రుపాయ్ నోటు మీద అంబెడ్కర్ ఫొటో గాని, అంబెడ్కర్ జయంతి రోజున శలవు ప్రకటించటం గాని చేయలేదు. పై ప్రధానులు హరిజన పధాన్ని కూడా నిషేధం లేదు. వీరందరు అంబెడ్కర్ జయంతి రోజున దండలు వేసి, నాలుగు మాటలు మాట్లాడి వెళ్ళపోయారే తప్ప ,

మిగతా 2లో..



# మాక్ అసెంబ్లీలో అద్భుత దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

దీనిపై సుదీర్ఘ చర్చ జరిగిన తర్వాత ఈ బిల్లు ఆమోదం పొందినట్లుగా స్పీకర్ ప్రకటించారు. బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఉండవల్లి శ్రీనివాసరావు రెండవ బిల్లును ప్రవేశ పెట్టారు, ఎంబిసి లకు అట్రాసిటీ యాక్ట్ కొరకు బిల్లును ప్రతిపాదించారు. ఆత్మగౌరవం చంపుకొని జీవిస్తున్న సంచార జాతి వారికి ఈ బిల్లు రక్షణ కల్పిస్తుందన్నారు. బీసీ లకు చట్టసభల్లో 50 శాతం కొరకు మరోబిల్లును, బహుజనులకు వృత్తి నైపుణ్యం కొరకు పూలే, అంబేద్కర్ భవనాలు ప్రతీ మండలానికి ఒకటి నెలకొల్పాలన్నది బిల్లు. ఈ బిల్లు కు చంద్రప్రసాద్, రాబర్ట్ అను సభ్యులు మద్దతు పలికారు. ఐతే ఈ బిల్లు ఆమోదం పొందడానికి ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి, బిల్లులో తప్పులు ఉండడంతో దీనికి ఒక నిజానిర్ధారణ కమిటీని నియమించారు, ఆ కమిటీ బిల్లులో దోషాలున్నా యని నిర్ధారించడంతో ముఖ్యమంత్రి ని అరెస్ట్ చేసి కటకటాల్లోకి నెట్టారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో ఎంత పెద్ద వారైనా చట్టం ముందు అందరూ సమానమే అన్నది ఈ అరెస్ట్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.

**ఆర్థిక శాఖ బిల్లులు**

ఆర్థిక శాఖమంత్రి నేరేళ్ల కోటేశ్వరరావు బిల్లు ను ప్రవేశ పెడుతూ ముఖ్యమంత్రి, గవర్నర్, స్పీకర్ కు మాత్రమే తమ ప్రభుత్వం లో ఉచిత సెక్యూరిటీ ఉంటుందన్నారు, మిగతా వారు సెక్యూరిటీ కావాలంటే కొంత మొత్తం లో ప్రభుత్వానికి చెల్లించాలి అన్నారు

**బడ్జెట్ కేటాయింపులు:**

బహుజన బడ్జెట్ లో కేటాయింపులు ఆర్థిక మంత్రి చదివి వినిపించారు.

15 శాతం ఎస్ సి లకు, 8శాతం ఎస్ టి లకు, 27శాతం బి సి లకు, ఆరోగ్యానికి 10 శాతం, 2శాతం రోడ్లు, భవనాలకు, ప్రాజెక్టు లు దీర్ఘకాలంలో నిర్మాణం జరుగుతుంది అన్నారు. వ్యవసాయానికి 8 శాతం మరియు విత్తనాలు, ఎరువుల కు బ్రాండ్ కంపెనీలు మాత్రమే అనుమతి అని నకిలీ అని రుజువైతే తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పన్నుల విషయం లో డిప్యూటీ ఫైనాన్స్ మినిస్టర్ క్రాంతి కుమార్ కొన్ని బిల్లులు ప్రతిపాదించారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ కొరకు 3 ఎంబీపీఎస్ వరకు పన్ను రాయితీ ,ఆహార ఉత్పత్తులలో 100గ్రామ్ ల ధర 20 రూపాయల లోపు ఉన్న ఉత్పత్తులపై సుంకాన్ని ఎత్తివేయాలని, ప్రాపర్టీ కొనుగోలులో 800 చదరపు అడుగుల లోపు వారికి పన్ను రాయితీ ఆపై వారికి ఒక శాతం పన్ను విధించారు. సోషల్ వెల్ఫేర్ మంత్రి 4 ఎకరాలు పేదలకు ఉచితం గా ఇవ్వాలని బిల్లును ప్రవేశ పెట్టారు. తరువాత హోమ్ శాఖ, న్యాయ శాఖ మంత్రులు తమ బిల్లులను ప్రవేశ పెట్టగా అడ్మినిస్ట్రేషన్ శాఖా మంత్రి కొత్తగా కులాంతర వివాహాలు చేసుకున్న వారిని సమతా కులంగా పరిగణిస్తూ బిల్లు ను ప్రవేశ పెట్టారు. మొత్తం 27 బిల్లులు సభలో ప్రవేశ పెట్టగా అన్నింటిని సభ్యులు ముక్తకంఠంతో ఆమోదం తెలిపారు. సోషల్ వెల్ఫేర్ మరియు బి.సి మినిస్టర్లు ప్రవేశపెట్టిన బిల్లులలో ఆర్థిక మంత్రి కేటాయించిన సబ్ ప్లాన్ ఫండ్స్ ను వేరేవాటికి వాడడం తో ప్రతిపక్ష నాయకులు బడ్జెట్ ను సభ ఆమోదించిన తర్వాత మంత్రివర్యులు ఆ నిధులను వేరే కార్యక్రమాలకు దారి మళ్లించి ,ఖర్చు పెట్టటం, సభ నిర్ణయాలను అగౌరపరచడం , సభ్యుల తీర్మానాన్ని తృణీకరించడం తదుపరి దీని మీద కమిటీ లు, న్యాయస్థానాల తీర్పును, ఏవిడెన్స్ లను ఆధారం చెసుకొని స్పీకర్ గారు ముఖ్యమంత్రి గారిని ఒక నిముషంపాటు జైలులో ఉంచాలని ఆదేశించారు. ఇదే విధంగా అధికర పక్ష సభ్యులు మాట్లాడుతూ, సత్సంప్రదయాన్ని గౌరవించి మా ముఖ్య మంత్రి గారు జైలుకు వెళ్లారు. అదే విధంగా ఏ ప్రతి పక్ష నాయకుడైనా గత 70 సంవత్సరాల నుండి నిదుల దారి మళ్లింపునుండి ఎవరు కూడా అడగకపోవటానికి కారణాలను పరిశీలించగా ఈ ప్రతిపక్ష నాయకుడు ముడుపులు తీసుకొని ఈ విషయాలను గత ప్రభుత్వం లో నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఆ యొక్క ఆధారాలను స్పీకర్ గారికి అందచేయటంలో వాదోపవాదాలు తర్వాత వారిని కూడ జైలు కు పంపించారు. అదేవిధంగా ఒక ప్రతిపక్ష సభ్యుడు అధికార పక్షం లోకి మారడం వల్ల అతన్ని సస్పెండ్ చేయడం జరిగింది సభలో సుదీర్ఘ చర్చల తర్వాత స్పీకరు గారు40 బిల్లును ఆమోదించడం జరిగింది.

## ప్రైవేట్ ట్రైన్స్ కోసం బిడ్స్ ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

2022 మార్చి వరకు) జీడీపీ 11 శాతం మేర పెరిగొచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 7.7 శాతం మేర తగ్గొచ్చని, కానీ తర్వాత వీ షేప్ రికవరీ ఉంటుందని పేర్కొంది. కరోనా వైరస్ ప్రతికూల పరిస్థితుల్లో కూడా వ్యవసాయ రంగంపై ఎలాంటి ప్రభావం పడలేదని, అన్ని రంగాలు చతికిలపడినా కూడా వ్యవసాయ రంగంలో మాత్రం వృద్ధి నమోదైందని వివరించింది. పేదలను పేదరికం నుంచి బయట పడేయడానికి కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా ఆర్థిక వృద్ధిని కొనసాగించాలని తెలిపింది.

## ప్రత్యేక హోదా అంశాన్ని కూడా కేంద్ర బడ్జెట్‌లో స్థానం కల్పించాలి !

(మొదటిపేజీ తరువాయి)

గురించి చర్చించామని అన్నారు. విద్యుత్ ఆదా చేసే ప్రాజెక్ట్ కాబట్టి కేంద్రం నుంచి సహాయం కోరానని, రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య ఉన్న విద్యుత్ పెండింగ్ అంశాలను కూడా కేంద్ర మంత్రితో చర్చించానని ఆయన అన్నారు. స్టేట్ డెవ లప్‌మెంట్స్ రుణాలపై వడ్డీని తగ్గించాలని కోరానన్న ఆయన రాష్ట్రానికి భారం కాకుండా ఎక్కడైతే కేంద్రం నుంచి గ్రాంట్లు వచ్చే అవకాశం ఉందో వాటిని పరిశీలిస్తున్నామని అన్నారు. పాత ఖర్చులు, అప్పులు తగ్గించుకోవాలని కోరుతు న్నామన్న ఆయన కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఆలస్యం లేకుండా నిధులు ఇవ్వాలని బడ్జెట్ లో కోరుతున్నామని అన్నారు. ప్రత్యేక హోదా అం శాన్ని కూడా కేంద్ర బడ్జెట్ లో స్థానం కల్పించాలని, ఏపీ పునర్విభజన వల్ల నష్టం జరిగింది కాబట్టి రాష్ట్రానికి సాయం చేయాలని కోరుతున్నామేనియా అన్నారు.

# గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవికి నామినేషన్






**బాపట్ల ప్రజాపాలన :** గ్రామ పంచాయితీ సర్పంచ్ ఈ రోజు దాకలైన నామినేషన్లు. చెరువు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా యెహెషువ భార్య కటికల. సుజాత నామినేషన్ దాఖలు చేశారు . మూలపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బొలిమెర అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. చుండూరుపల్లి సర్పంచ్ అభ్యర్థి గా జె. శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. బాపట్ల మండలం చుండూరు పల్లి సర్పంచి అభ్యర్థి గా తెదేపా బలపరిచిన జష్టి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు

## పాలకులకు చిత్తశుద్ధి ఏది?

(మొదటిపేజీ తరువాయి)

చేష్టలతో ఘన పరచలేదు. ఇవి అన్ని అక్షర సత్యాలు. 1989 లో శ్రీ వి.పి సింగ్ గారు ప్రధానమంత్రి అయిన తర్వాత 1990 లో అంబెద్కర్ జయంతి కి తొలిసారిగా జాతీయ శలవు దీనంగా ప్రకటించారు. అప్పటి నుండి ఈరోజు వరకు ప్రతి ప్రభుత్వం అంబెద్కర్ జయంతి రోజున శలవు ప్రకటిస్తూ వస్తున్నారు, మద్యలో పి.వి. నరసింహారావు కాలంలో ఒక్క సంవత్సరం తప్ప. వి.పి. సింగ్ 1990లో అంబెద్కర్ కు భారత రత్న ప్రకటించారు. అంబెద్కర్ పేరు మీద రెండు రుపాయల ణాణెం, రెండు రుపాయల పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో తొలిసారిగా అంబెద్కర్ నిలువెత్తు చిత్రపటాన్ని పెట్టారు. (ఒక రాజ్యాంగ నిర్మాత చిత్ర పటం పార్లమెంట్ లో పైన పేర్కొన్న ప్రధానమంత్రులు పెట్టలెదంటే వారికి ఎంత కులవివక్ష ఉందో మనమందరము తెలునుకొని పౌరుషం తెచ్చుకోవాలి) నియోబుద్ధిస్టులకు రిజర్వేషన్లు ప్రటటించింది వి.పి. సింగ్. అంబెద్కర్ మనుమడైన ప్రకాష్ అంబెద్కర్ కు రాష్ట్రపతి కోటాలో నామినేటెడ్ రాజ్యసభ సభ్యత్వం ఇప్పించింది వి.పి. సింగ్. హరిజన పధాన్ని నిషేధించింది వి.పి. సింగ్. బి సి లకు మండల్ కమిషన్ ను అమలు చేసింది శ్రీ వి.పి. సింగ్.

అధ్వాణి రధయాత్రను అడ్డుకున్నది శ్రీ వి.పి.సింగ్ గారు. అందుకే ఆయనను ప్రధానమంత్రి పదవినుండి దించేసారు. ఈ దేశంలో అంబెద్కర్ కు గుర్తింపు ఇచ్చింది మా పార్టీ అంటే మా పార్టీ అని తుప్పు పట్టిన డబ్బాల వాగుచున్న కాంగ్రెస్ పార్టీ కి, బిజెపి కి, తెలుగు దేశం కు చెంపదెబ్బ లా ఈ సమాచారం చెప్పండి.

## బహ్రెయిన్‌లో ఫిబ్రవరి 1 నుండి మళ్ళీ లాక్ డౌన్




**హైదరాబాద్ (ప్రజాపాలన) :** గల్ఫ్ రాష్ట్రమైన బహ్రెయిన్ లో కరోనా కేసులు మళ్ళీ అధికమైన కారణంగా ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి మళ్ళీ లాక్ డౌన్ ని విధిస్తున్నట్లు అక్కడి గవర్నమెంట్ తెలిపినట్లు సమాచారం. రెండవ రకం కరోనా విజృంబిస్తున్నట్లు చిన్న దేశమైన బహ్రెయిన్ లో నిన్న ఒక్క రోజే 400కు పైగా కరోనా రెండవ రకం కేసులు నమోదయ్యాయి. ఈ లాక్ డౌన్ ఎప్పటి వరకూ ఉంటుందో ఇంకా ప్రకటించాల్సివుంది.

## సకాలంలో ప్రాజెక్టులు పూర్తి కావాలి

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలు వచ్చాయని అన్నారు. సొరంగంలో విరిగిపడ్డ మట్టిని తొలగించే పనులు, పటిష్టం చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశామన్నారు. జులై నాటికి ఈ పనులు పూర్తిచేయడానికి కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. వెలిగొండలో టన్నెల్ 1 హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తిచేశామని అధికారులు తెలిపారు. టన్నెల్ 2 హెడ్ రెగ్యులేటర్ పనులు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్నట్లు, మూడున్నర నెలల్లో ఈ పనులు పూర్తిచేస్తామని పేర్కొన్నారు. టన్నెల్ 1 తవ్వకం పనులు పూర్తి చేశామన్న అధికారులు లైనింగ్ పనులు కొనసాగుతున్నాయన్నారు. టన్నెల్ 2 లో ఆగష్టు నాటికి పనులు పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన నల్లమల సాగర్ నీటినిల్వకు సిద్ధం చేశామని అధికారులు తెలపగా.. ఆర్ అండ్ ఆర్ పనులు అక్టోబరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన కాల్వల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలన్నారు.

## సెయింట్ ఆన్స్ లో గిట్ హబ్ పై ముగిసిన వర్క్‌షాపు



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో గిట్ మరియు గిట్ హబ్ పై 4 రోజుల వర్క్ షాపు విజయవంతముగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారి సహకారముతో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగ విద్యార్ధులకు గిట్ మరియు గిట్ హబ్ గత 4 రోజులగా వర్క్ షాపు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ అన్నారు. ఈ వర్క్ షాపులో విద్యార్ధులకు గిట్ మరియు గిట్ హబ్‌పై అవగాహన కల్పించి వాటిపై ప్రాక్టికల్స్ నిర్వహించినట్లు తెలిపారు. గిట్ హబ్ వలన ప్రాజెక్ట్ కొలాబ్రేషన్, డేటా స్టోరేజ్, ప్రాజెక్ట్ స్టోరేజ్, డిజిటల్ ప్రొఫైల్ క్రియేషన్ ను సమర్ధవంతముగా నిర్వహించవచ్చునన్నారు. ఈ వర్క్ షాపు కు ఎ.పి.యస్.యస్.డి.సి, విజయవాడ నుండి బి శివరంగనాయకులు, బి ఫణికుమార్, యమ్ శ్రీనివాసరెడ్డి, పి ఇందుప్రియలు పాల్గొన్నారన్నారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న విధ్యార్ధులను సి.యస్.ఇ విభాగాధిపతి డాక్టర్ పి. హరిణి అభినందనలు తెలిపారు.

## రియల్ బూమ్ వారి శ్రీ శివ సాయి నగర్ నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ



**నరసరావుపేట, ప్రజాపాలన :** రియల్ బూమ్ వారి శ్రీ శివ సాయి నగర్ నూతన వెంచర్ బ్రౌజర్ ని కోటప్పకొండ దగ్గర్లో శ్రీ శివ సాయి నగర్ వెంచర్ నందు నూతన బ్రౌచరు రియల్ భూమి చైర్మెన్ ఎమ్ వి సత్య మరియు సీఈఓ శ్రీనివాస నాయుడు డైరెక్టర్ జి కె నాయుడు ఆధ్వర్యంలో నూతన బ్రౌచర్ ఆవిష్కరించడం జరిగింది .

ఈ కార్యక్ర మంలో చైర్మన్ మాట్లాడుతూ నూత నంగా జిల్లా అవుతున్న నరసరావు పేట కి అతి దగ్గరలో కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి దేవాల యంకి సమీపాన అదేవిధంగా జెఎన్టియు యూనివర్సిటీ అతి దగ్గరలో శ్రీ శ్రీనివాస నగర్ వెంచర్ ప్రారంభించడడం చాలా ఆనందంగా ఉంది అని అందరికీ సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరలో శ్రీ శ్రీనివాస నగర్ లో ఓపెన్ ప్లాట్స్ లభిస్తుంది అన్నారు అదే విధంగా ఇటువంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో యొక్క వెంచర్ ని ప్రారంభించడం చాలా బాగుందని అన్నారు ఈ కార్యక్రమంలో రియల్ బూమ్ చైర్మన్ ఎం వి సత్య మరియు సీఈఓ శ్రీనివాస నాయుడు డైరెక్టర్ జి కె నాయుడు శ్రీ శ్రీనివాస నగర్ వెంచర్ ఓనర్ రాజు మరియు కస్టమర్లు మరియు మార్కెటింగ్ మిత్రులు పాల్గొన్నారు

# అభ్యర్థుల కోసం టీడీపీ వెతుకులాట

### వైసిపి లో పెరుగుతున్న సర్పంచ్ అభ్యర్థులు

**పల్నాడు ఇంచార్జి. ప్రజాపాలన. :** పంచాయతీ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థుల కోసం టీడీపీ వెతుకులాట మొదలు పెట్టింది. అయినా అభ్యర్థులు దొరకని పరిస్థితి గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో నెలకొంది. టీడీపీ నేతల మధ్య అంతర్గత విభేదాలు చెల్లాచెదురైన పార్టీ క్యాడర్‌తో సర్పంచ్ అభ్యర్థుల కోసం తెలుగుదేశం పార్టీ వెతుకులాట ప్రారంభించింది..ఆయా మండలాల్లోని గ్రామాల్లో పోటీచేసే అభ్యర్థులకు టిడిపి తరఫున నిలబడటానికి ఎవరు ముందుకు రాక పోవటం గమనార్హం మాచర్ల నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ ను పట్టించుకునే దిక్కే లేకపోవటం, టీడీపీ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కొమ్మారెడ్డి చలమారెడ్డి నామ మాత్రంగా ఉండడంతో మండల స్థాయి నాయకులకు ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో టిడిపి ఉంది. దీంతో ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని అభ్యర్థులను రండి బాబూ రండి.. పంచాయతీ ఎన్నికల్లో పోటీకి రండి..నామినేషన్ పత్రాలు మావే. పత్రాలు భర్తీ చేసేది మేమే.. నామినేషన్ ఫీజులూ మేమే చెల్లిస్తాం.. మీరు పోటీ మాత్రమే చేయండి..అంటూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఆఫర్లు ప్రకటిస్తూ బతిమలాడు కుంటున్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గంలో ప్రతిపక్ష టీడీపీ తాజా పరిస్థితి ఇది. టీడీపీ మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరికే పరిస్థితి లేకపోవడంతో ఆ పార్టీ నేతలు వెతుకులాట మొదలు పెట్టారు. ఒకవైపు అధికార పార్టీ వైసీపీ తరఫున రంగంలోకి దిగేందుకు అనేక మంది ఆశావహులు రెడీగా ఉన్నారు. వీరు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులు కోసం ఇప్పటికే ప్రయత్నాలు మొదలు పెట్టారు ఏకంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడే ఆశావహులు తన బలం చూపించటానికి గ్రామ స్థాయిలో జనాలను తీసుకెళ్లి ఎమ్మెల్యే ముందు బల నిరూపణ చేస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే ఆశీస్సులు ఎవరికి ఉంటే వారు వైసీపీ తరఫున అభ్యర్థిగా నిలబడితే గెలుపు నల్లేరు మీద నడకే అవుతుందని భావిస్తున్నారు దీంతో ఎమ్మెల్యే ఆశీస్సులు కోసం అభ్యర్థు



లు ఎదురు చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్తేజం తెచ్చేందుకు పార్టీ అధిష్టానం నియోజకవర్గ నేతలకు అనేక సూచనలు చేస్తూ పంచాయతీ ఎన్నికల్లో అన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీలో నిలిపి అధికార పార్టీ అభిమానులను ఇరుకున పెట్టాలని టీడీపీ అధిష్టానం ఆ పార్టీ జిల్లా నేతలకు హుకుం జారీ చేసింది. దీంతో ఆ పార్టీకి చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జిలు అభ్యర్థుల కోసం వెతుకులాట ప్రారంభించారు. ఉన్న ఒకరిద్దరు కార్యకర్తలను ఎన్నికల్లో పోటీ చేయాలంటూ వేడుకుంటున్నారు. వారు కాదు... కూడదంటూ ముఖం చాటేస్తుండడంతో నేతలు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. మీరు పోటీకి ముందుకు వస్తే నామినేషన్ పత్రాలు తామే తెస్తామని..వాటిని తామే భర్తీ చేస్తామని... చివరికి నామినేషన్ ఫీజులు కూడా తామే చెల్లిస్తామని..ఆఫర్ల మీద ఆఫర్లు ప్రకటిస్తూ బతిమలాడు కుంటున్నారు. అయితే వీటితోపాటు ఎన్నికల్లో ఖర్చయ్యే మొత్తాన్ని సైతం మీరే చెల్లిస్తే పోటీలో నిలబడతామని ఉన్న అరకొర టీడీపీ కార్యకర్తలు తేల్చి చెబుతుండడంతో టీడీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. అధిష్టానం చెప్పిన మేరకు అన్ని స్థానాల్లో అభ్యర్థులను ఎలా నిలబెట్టాలో తెలియక దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కనీసం కొన్ని స్థానాల్లో అయినా అభ్యర్థులను పోటీలో నిలిపి చేతులు దులుపుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. రాష్ట్రంతో పాటు జిల్లాలో వైఎస్ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టింది.

దీంతో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున లబ్ధి పొందారు. ఈ పరిస్థితుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులకే మద్దతు పలుకుతున్నారు. ప్రతిపక్ష టీడీపీ మద్దతుతో పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో టీడీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. మాచర్ల నియోజకవర్గంలో టిడిపి పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. దీంతో క్యాడర్ అధికార పార్టీలో చేరిపోయింది. పంచాయతీ ఎన్నికల సందడి గ్రామాల్లో పూర్తిస్థాయిలో మొదలైన గ్రామ స్థాయిలో అనేక మంది వైసిపి అభ్యర్థిగా నిలబడి ఎందుకు ఆసక్తి చూపటం అధికార ప్రతిపక్ష టిడిపి పార్టీకి ఎవ్వరు లేకపోవడం దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది గురజాల సబ్ డివిజన్ పరిధిలోని మూడో విడత ఎన్నికలు జరుగుతుండడంతో ముందు ముందు ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఒక తాటిపై నిలబడి అభ్యర్థులను నిలబెట్టేందుకు కృషి చేస్తుందేమో వేచి చూడాల్సిన పరిస్థితి నియోజకవర్గంలో ఒకవైపు వైసీపీ జెండా రెపరెపలాడుతుంది మరోవైపు నియోజకవర్గంలో టీడీపీ పార్టీకి ముందుండి నడిపించే నాయకుడు లేక టిడిపి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

## శివరామకృష్ణ కుటుంబాన్ని అన్ని విధాలా టిడిపి ఆదుకుంటుంది

*మాజీ మంత్రి దేవినేని ఉమా*



**కంచికచర్ల జనవరి 29(ప్రజాపాలన) :** పత్తి రైతు శివ రామకృష్ణ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా వెం టనే ప్రకటించాలని రాష్ట్ర మాజీ జలవనరుల శాఖ మాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. గత రాత్రి చెవిటికల్లు గ్రామానికి చెందిన సిరి వేరు శివరామకృష్ణ అనే కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఆయన .కుటుంబాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాజీ ఎ మ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి శుక్రవారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉ మామహేశ్వర నురావు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య మీడియాతో మాట్లాడుతూ పంట చేతికొచ్చే త రుణం లోఈ ఏడాది అధిక వర్షాల వల్ల రైతులు పూ ర్తిగా దెబ్బ తిన్నారని ని.ఆయన అన్నారు.ఈ నియో జకవర్గంలో కౌలు రైతుల ఆత్మహత్యలు రెండు జరి గాయని ఆయన కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి స్పందించకపోవడం ఏమిటి అని ఉమా ప్రశ్నిం చారు. రైతు భరోసా కేంద్రాలు పెట్టి రైతుల్ని పచ్చిగా ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని అని దుయ్యబట్టా రు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరవాలని ఉమా అన్నారు. అకాల మృత్యువా త గురైన శివరామ కృష్ణ కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఉమాడిమాండ్ చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఉమా తంగిరాల సౌమ్య ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మం డల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు గ్రామ పా ర్టీ అధ్యక్షులు నాగార్జున కోగంటి విష్ణు బత్తుల శ్రీనివా సరావు చల్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 8 మందిపై బైండోవర్ కేసు నమోదు



**పొన్నూరు, ప్రజాపాలన :** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 8అంది పై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పొన్నూరు సెబ్ ఎస్సై శివరాం ప్రసాద్ విలేకరులకు తెలిపారు.శుక్రవారం వీరిని ఇంచార్జ్ తహశీల్దార్ వీర నారాయణ ఎదుట హాజరు పరిచామని పేర్కొన్నారు. నండూరు ,చింతలపూడి ,మాచవరం ,చుండూరు గ్రామాలకు చెందిన వ్యక్తులు వీరిలో ఉన్నారని తెలిపారు. వీరు గతంలో అక్రమ మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తూ కేసులు నమోదైన వారని చెప్పారు.ఎన్నికల నియమావళిని దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తల చర్యల్లో భాగంగా వీరిని బైండోవర్ చేశామన్నారు. ఒక్కొక్కరిపై రూ 50 వేలు కిమ్మత్తు పై బైండోవర్ చేయడం జరిగిందని వెల్లడించారు.

### తొలిరోజు నామినేషన్లు నిల్



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక మండల పరిధిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న రామన్న పేట పంచాయతీకి తొలిరోజైన శు క్రవారం ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదని రిటర్నింగ్ అధికారి చంద్రశేఖరరావు తెలిపారు. రామన్నపేట పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ కె. నేతాజీ, తహసీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు, ఈఓఆర్డీ గౌస్ మొహిద్దీన్ ఆలీ, రామన్నపేట పంచాయతీ కార్యదర్శి బెల్లంకొండ ప్రసాదరావు, పందిళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎన్. సూర్యనారాయణ ఎన్నికల నామినేషన్ల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పోలీస్ కాంప్లెక్స్ చోరీ కేసును ఛేదించిన కారంపూడిపోలీసులు

- నలుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు
- విలేకర్ల సమావేశంలో గురజాల డి.ఎస్.పి జయ రాం ప్రసాద్ వెల్లడి



**కారంపూడి, ప్రజాపాలన :** స్థానిక బస్టాండ్ సెంటర్లోని పోలీస్ కాంప్లెక్స్ లో గల మూడు షాపుల్లో ఈనెల 11వ తేదీన చోరీ జరిగింది. సెల్ షాప్ లో చెప్పుల షాప్ లో సెల్ ఫోన్లు నగదు అపహరించుకుని పోయారు. ఈ కేసును పోలీసులు సవాలుగా తీసుకోవడంతో ఆ నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్న ట్లు డీఎస్పీ జయ రాం ప్రసాద్ శు క్రవారం విలేకరులకు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గురజాల రూరల్ సిఐ ఉమేష్ కుమార్, కారంపూడి ఎస్సై రవికృష్ణ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడిం చారు. నిందితులు చాకచక్యంగా కేవలం పది నిమిషాల సమయం లోనే చోరీకి పాల్పడ్డారని దీనిపై కారంపూడి ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీస్ కాంప్లెక్స్ లోనే చోరీ జరగడంతో ఈ కేసును ప్రత్యేక కేసుగా పరిగణించి నిందితులను చాకచక్యంగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విరు అంతర్రాష్ట్ర దొంగలాగా డిఎస్పీ తెలిపారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కె ఎం మారుతి, అదే రాష్ట్రానికి చెందిన టీ.కుమారా, కర్నూలు జిల్లా మహానంది కి చెందిన బూసిగల్ల శేషు, అదే జిల్లాకు చెందిన నలబోతుల మధు లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందిత ులు స్థానిక చెక్పోస్ట్ సెంటర్ లో సంచరిస్తుండగా అనుమానంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా చోరీకి పాల్పడిన వ్యక్తులు గుర్తించామని డిఎస్పీ తెలిపారు. తమ విచారణలో పోలీస్ కాంప్లెక్స్ లో జరిగిన చోరీకి పాల్పడింది తామేనని ఒప్పుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.ఈ కేసు విషయమై ప్రత్యేక టీమ్లు ద్వారా నిందితులను చాకచక్యంగా పట్టుకొని కేసు రికవరీ చేసిన కారంపూడి ఎస్సై గల్లా రవికృష్ణ ను జిల్లా రూరల్ ఎస్పీ, గురజాల డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. టీం లో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా డీఎస్పీ పారి దోషకాన్ని అందజేశా రు. ఈ సమావేశంలో గురజాల రూరల్ సిఐ ఉమేష్ కుమార్, కారంపూడి ఎస్సై రవికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిటాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు

## ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



**కంచికచర్ల జనవరి 29 (ప్రజాపాలన) :** ప్రశాంత వాతావ రణంలో ప్రతి ఒక్కరూ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ ర వీంద్రనాథ్ బాబు సూచించారు.కంచికచర్ల మండలంలోని అత్యంత సమస్యాత్మ కమైన పరిటాల నక్కల పే ట గ్రామంలో శుక్రవారం ఆయన పర్య టించి పోలింగ్ కేంద్రాలను పరిశీ లించారు. ఆయా గ్రామాల్లో ఓటర్ల ను కలుసుకొని ఓటు హక్కు విని యోగంపై అవగాహన క ల్పించా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ ఫిబ్రవరి 9న విజయవాడ డివిజన్లో జరిగే గ్రామ పంచాయ తీ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుని వంద శాతం పోలింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఓ టుకు రాకుండా ఎవరు ఇంట్లో కూర్చోవద్దు అన్నారు. ఎన్నికలను పురస్కరించుకుని నందిగామ సబ్ డివి జన్ పరిధిలో అత్యంత సమస్యా త్మకమైన గ్రామాల లో ఎలాంటి ఘర్షణ లు అల్లర్లు తలెత్తకుండా ముంద స్తు చర్యల్లో భాగంగా సిబ్బం దిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఎవరైనా పోలింగ్ కేంద్రాల వద్ద కానీ కౌం టింగ్ సమయంలో కానీ ఎన్నికల విధులకు ఆటంకం కలిగి ంచే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటా మ న్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నిబం ధన ల ప్రకారం ఎన్నికలు సజావుగా జరిగేలా పూర్తి బందో బస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రౌ డీషీటర్లు చెడు నడత కలవారు ఎన్నికల సందర్భంగా అల్లర్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో ఇప్పటికే పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించి ఎన్నిక లు ప్ర శాంతంగా జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించా మన్నారు. శు క్రవారం సబ్ డివిజన్ లో పర్య టించి ఫిబ్రవరి 9న జరిగే తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడం కోసం పోలీస్ శాఖ పరంగా తీసుకోవాల్సిన బందోబస్తు పై సిబ్బందికి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నంది గామ డిఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి నందిగామ రూరల్ సీఐ కె సతీష్ ఎస్ ఐ లు రంగనాథ్ లక్ష్మి ఎంపీడీవో కే శి ల్పా తాసిల్దార్ రాజకుమారి గ్రామ కార్యదర్శి నాని బా బు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్నికల కోడ్ అమలు

**రాజుపాలెం, జనవరి 29 ( ప్రజా పాలన) :** మండలపరిషత్ కార్యలయంలో శుక్రవారం ఉన్నత అధికారుల అదేశాలమేరకు మండల అధికారుల సమావేశం జరిగింది ఈ సందర్బంగా తహశీల్దార్ నగేశ్ మాట్ల డుతూ మండలంలో మోడల్ కోడ్ అఫ్ కాంటాక్ట్ అమలులో ఉండని గ్రామా లలోని విగ్రహాలకు ముసుగులు కప్పాలని ,ప్రజా ప్రతినిధుల పోస్టర్లు ఫ్లెక్సీలు తొలిగించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ నగేశ్ ,ఈవోపీఆర్డీ కె శ్రీనివాసరావు మండలంలోని పలు పోలింగ్ బూతులు లో మౌలిక సదుపాయలు ఎలాఉన్నాయని పరిశిలించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తలుపుల శ్రీనివాసరావు ,ఎంఈఓ మల్లిఖార్జున శర్మ ,ఎస్ ఐ కె అమీర్ సూపెర్డెంట్ జగన్నాధం పంచాయతి సెక్రటరీలు రవి కుమార్ ,జయ ప్రకాశ్ ,తేజశ్రీ ,మహంకాళమ్మ ,సదాశివకుమారి ,లక్ష్మి కళ ,మిల్కరాజ్ ,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల మండలంలో తొలి రోజు 12 నామినేషన్లు

**కంచికచర్ల జనవరి 29 (ప్రజాపాలన) :** కంచికచర్ల మండలం లో శుక్రవారం తొలిరోజు 12 నామినే షన్లు దాఖలు అయినట్లు ఎంపీడీ వో కానూరు శిల్ప తెలిపారు. వేములపల్లి నామినేషన్ కేంద్రంలో శుక్రవారం వేము లపల్లి సర్పంచ్ పదవికి 2 నామినేషన్లు, వార్డు అభ్య ర్థిగా 1 నామినేషన్ దాఖలు చేశారు. ఎస్ అమరవరం సర్పంచ్ అభ్యర్థిగా 1 నామినేషన్ దాఖలు చేశారు. ప రిటాల గ్రామ సచివా లయంలో వార్డు పదవికి 2 నామి నేషన్లు దాఖలయినట్లు తెలిపారు. కీసర గ్రామపంచా యతీ కార్యా లయంలో నామినేషన్ కేంద్రంలో గండేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్గా 1, వార్డు పదవుల కు 3 నామినేషన్లు , చెవిటికల్లు నామినేషన్ కేంద్రంలో మున్నలూ రు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా 1, వార్డు అభ్యర్థి గా 1 నామినేషన్లు దాఖలయినట్లు ఎంపీడీవో శిల్ప తెలిపారు

# సత్తెనపల్లి ఆటో డ్రైవర్లకు టాటా ఏసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

*రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ*



**నరసరావుపేట. ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాలు పన్నెడవ రోజు లో భాగంగా నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని సత్తెనపల్లి పట్టణము లో ఆటో డ్రైవర్ల కు మరియూ టాటా ఏసీ డ్రైవర్ల కు రోడ్డు భద్రత గురించి మరియూ మోటార్ వాహనాలచట్టం గురించి అవగాహన కలిపించాము అని గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీషల్ సభ్యులు మరియూ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం డ్రైవర్ల తప్పుతో నే జరుగుతున్నయా అని,ఈ సందర్భంగా డ్రైవర్ల నుద్దేశించి మాట్లాడుతూ వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ప్రాణాలు డ్రైవింగ్ చేసే డ్రైవర్ చేతిలోఉంటుంది అని డ్రైవర్లు ఏకాగ్రత తో వాహనాలు నడపాలి అని, ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు తక్కువ ఉండటం వాహనాలరద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టీ ఆటో డ్రైవర్లు తొందరపాటుగా వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచుకోవద్దు అని తెలిపారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు సత్తెనపల్లి పిడుగురాళ్ల మధ్య ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు అని వారి సూచనలమేరకే ఈరోజు మీకు రోడ్డు భద్రత పై అవగాహన కలిపించి కరపత్రాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.డ్రైవర్ల చేత సడక్ సురక్షా జీవన్ రక్షా అనే నినాదం చేపించారు ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ సభ్యులు బాషా, కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం కార్యకర్త భౌతిక కాయానికి నివాళులు అర్పించిన డా.కోడెల శివరాం

**నకరికల్లు. ప్రజాపాలన :** నకరికల్లు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ధూపాటి రాజా గత రాత్రి యాక్సిడెంట్ లో మరణించారు.. ఆ విషయం తెలుసుకున్న డాక్టర్ కోడెల శివరామకృష్ణ అతని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తన కుటుంబాన్ని పరామర్శించారు. నకరికల్లు మండలంలో బలమైన కార్యకర్త నీ కోల్పోయామని డాక్టర్ కోడెల శివరాం అన్నారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నకరికల్లు మండలం పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.




మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం


శనివారం 30, జనవరి 2020

# తేజో భారత్ ప్రతీక టీమ్ ఇండియా

అదొక అసాధారణ విజయం, చరిత్రాత్మక గెలుపు, ఉత్కృష్ట విజయం... ఆస్ట్రేలియాలో, ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు నుంచి ఒక అపూర్వ కీర్తిపతాకను స్వాయత్తం చేసుకోవడంలో టీమ్ ఇండియా సాధించిన సాఫల్యానికి, మన భాషలోని ప్రశంసా సూచిత విశేషణాలన్నిటినీ జోడించవచ్చు. ఆ సుప్రసిద్ధ జయం సిద్ధించి రోజులు గడుస్తున్నా, ఆ ఆనందం ఇంకా మనలను పులకరింపచేస్తూనే ఉంది కదా! విజేతలుగా స్వదేశానికి తిరిగివచ్చిన టీమ్ ఇండియా క్రీడాయోధులకు సత్కార సన్మానాలు ఇంకా చేస్తూనే ఉన్నాం. అయితే ఆటకు వెలుపల విశాల జీవితానికి వర్తించే పలు పాఠాలు ఆ విలక్షణ విజయగాథలో ఉన్నాయి. ప్రజారంగంలో ఉన్న వారితో సహా అందరమూ మన యువ క్రికెట్ హీరోల నుంచి నేర్చుకోవల్సిన జీవన సత్యాలు ఏమిటి? కెప్టెన్ అజింక్య రహానేలో ప్రస్ఫుటమయినదేమిటో గమనించారా? నాయకత్వం. అవును, నాయకత్వానికి నిర్వచనం రహానే. నాయకుడు ఎలా ఉండాలి అన్న విషయమై ప్రచలిత మూసభావనను అతడు బద్దలుగొట్టాడు. అదృష్టం కలిసివచ్చినప్పుడూ, దురదృష్టం విరుచుకుపడినప్పుడూ అతడు ఒకేలా ప్రశాంతంగా, నిశ్చలంగా, ధీర దృఢత్వంతో వ్యవహరించాడు. జట్టును విజయశిఖరానికి అధిరోహింప చేశాడు. తన నాయకత్వాన్ని చాటుకోవడానికి ఎటువంటి భుజకీర్తులూ ధరించలేదు. ప్రత్యర్థులు క్రికెట్ జగత్ జెట్టీలు. అందునా వారి సొంతగడ్డపై తలపడడం. ఒక కఠోరమైన పోటీ. ప్రశాంత చిత్తంతో, ఉక్కు సంకల్పంతో తన నాయకత్వ విధులను నిర్వహించి చరిత్ర సృష్టించాడు. విజేతగా బోర్డర్–గవాస్కర్ ట్రోఫీని స్వీకరించిన తరుణమే, ఆయన నాయకత్వ విశిష్టతకు దృష్టాంతంగా భాసిల్లిందని తప్పక చెప్పాలి. ట్రోఫీని అందుకున్న వేళ జయధ్వానాలు మిన్నంటుతుండగా రహానే తన జట్టు సభ్యులను ఆ సమష్టి విజయోత్సాహంలో భాగస్వాములను చేసి తాను వారి వెనుక, వారిలో ఒకడుగా నిలబడ్డాడు. అసాధారణ విజయంలో ఆదర్శప్రాయమైన వినమ్రత. ఆ శుభవేళ రహానే నడవడి, వ్యక్తిగత ప్రతిష్ఠ, గర్వాతిశయాలకు పోకుండా జట్టుకే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిన గడచిన కాలంలోని నాయకత్వ శైలులను, క్రికెట్ దిగ్గజాలను గుర్తుకు తెచ్చింది. టీమ్ ఇండియా ప్రతిభాపాటవాల స్ఫూర్తిని సమున్నతం చేసింది. టీమ్ సభ్యులు అందరూ ఎటువంటి ఆభిజాత్యాలకు పోకుండా సమష్టి భావనతో వ్యవహరించారు. టీమ్ ఎంపికను ప్రాంతీయ అభిమానాలూ, అనుబంధాలు, వ్యక్తిగత పక్షపాతాలు ప్రభావితం చేసే రోజులు ఎప్పుడో గతించిపోయాయి. క్రికెట్ స్వతస్సిద్ధ ప్రజాస్వామిక వైఖరికి ఈ కాలమిస్టే ఒక సజీవ ఉదాహరణ. మా నాన్నగారి అడుగుజాడల్లో టెస్ట్ క్రికెటర్‌గా సుప్రసిద్ధుడిని కావాలని ఆరాటపడ్డాను. అయితే అందుకు అవసరమైన ప్రతిభా పాటవాలు నాకు కొరవడ్డాయి. ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్‌లో ఒక రిషభ్ పంత్, ఒక శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ కళను పునర్నిర్వచించడం చూసిన తరువాత క్రికెట్ వారసత్వ వ్యవహారం కానేకాదని, అది సంపూర్ణంగా ఆటలో పనితనం, క్రీడా ఉత్కృష్టతకు సంబంధించినదనే సత్యం నాకు మరింతగా అవగతమయింది. అర్జున్ టెండూల్కర్‌కు, భారతదేశపు అత్యంత ప్రసిద్ధిగాంచిన ఇంటి పేరు ఉంటే ఉండవచ్చు గానీ, ఆటలో ప్రశస్త క్రీడాప్రతిభను చూపితేనే టీమ్ ఇండియాకు అతడు ఎంపికవగలడు. ప్రతిభ మినహా మరేదీ అతన్ని టెస్ట్ క్రికెటర్‌ను చేయలేదు గాక చేయలేదు. అవును, నేటి క్రీడా ప్రపంచం పూర్తిగా ప్రతిభాపాటవాల ఆధారితమని మరోసారి వక్కాణిస్తున్నాను. క్రీడారంగ 'ధోనీకరణ'తో ఇది అనివార్యమయింది. క్రికెట్‌జగత్తులో ఎప్పుడూ ఎవరూ వినని రాంచీ నుంచి మహేందర్ సింగ్ ధోనీ ప్రభవించారు. ఆయన ఉత్థానంతో మహానగరాలకు వెలుపల ఉన్న అసంఖ్యాక చిన్నపట్టణాలలోని అశేష యువకులలో తామూ టెస్ట్ క్రికెటర్లం కాగలమనే ఆశాభావం నిండుగా జనించింది. ధోనీకి పూర్వం కపిల్‌దేవ్ లేక పోలేదు. ఆయన అనేక సంప్రదాయక అవరోధాలను అధిగమించి భారతీయ క్రికెట్ చరిత్రలో అద్వితీయుడుగా సుప్రతిష్ఠుడయ్యారు. అయితే ధోనీ తరంలో మాత్రమే క్రికెట్‌లో ఒక అపూర్వవిప్లవం సంభవించింది. చిన్నపట్టణాల నుంచి ప్రభవించిన క్రికెటర్లు భారతీయ క్రికెట్ భౌగోళికతకు ఒక కొత్త రూపునిచ్చారు. విజేతగా వెలుగొందాలన్న ప్రగాఢ ఆకాంక్ష వారిలో వ్యక్తమవుతున్నది. దానికి తగ్గ సంకల్పబలమూ వారిలో నిండుగా ద్యోతకమవుతోంది. క్రికెట్ అపూర్వంగా ప్రజాస్వామ్యీకరణ అయింది. అవకాశాలు పెరుగుతున్నాయి. పోటీదాయక వాతావరణం విస్తరిస్తోంది. ఇవి, విజయానికి కచ్చితమైన సానుకూలతలు కదా. కనుకనే ఇతర వృత్తులు కూడా క్రికెట్‌రంగ పద్ధతులు, విధానాలను అనుకరించడానికి ఆసక్తి చూపుతున్నాయి. భారతీయ క్రికెట్ ప్రపంచంలో అపూర్వమైన ఈ మార్పు రావడంలో అపార ధనసంపత్తిగల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఒక కీలకపాత్ర పోషించింది. ట్వంటీట్వంటీ మ్యాచ్‌లను క్రికెట్ అభిమానుల్లో ప్రతి ఒక్కరూ గౌరవించకపోవచ్చు, ఆదరించకపోవచ్చు. అయితే క్రికెట్‌లో అవకాశాలను ఇతోధికం చేయడంలో ఐపీఎల్ పాత్రను తక్కువ చేయడానికి వీలు లేదు. ఒక జస్ప్రీత్ బుమ్రాలా లేదా ఒక హార్దిక్ పాండ్యాలా ఏటా ఒక క్రికెట్ స్టార్ ప్రభవించేందుకు ఐపీఎల్ ఒక వేదిక అయింది అన్నది ఒక తిరుగులేని వాస్తవం. దేశీయ క్రికెటర్లు ప్రపంచపు అత్యుత్తమ క్రికెటర్లతో ఒకే డ్రెస్సింగ్ రూమ్‌లో కలిసి మెలిసి ఉండడాన్ని ఐపీఎల్ సాధ్యం చేసింది. ఇది మన నవ యువక్రికెటర్లలో ఒక ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోంది. ఈ పరిచయాలు అంతర్జాతీయస్థాయిలో టెస్ట్ క్రికెట్‌లో పాల్గొనగలిగే మానసిక స్వభావాన్ని యువ క్రికెటర్లలో నెలకొల్పుతున్నాయి. ఆత్మనిర్భర్ భారత్‌తో కాకుండా, ఒక ఆత్మవిశ్వాస స్ఫూర్తిని ఉత్పన్నం చేయడం వల్లే భారతీయ క్రికెట్ వాస్తవంగా ప్రపంచస్థాయిలో వెలుగొందుతోంది. భారతీయ క్రికెట్ ఎటువంటి సీమావధులను విధించుకోలేదు. సంరక్షణ పద్ధతులను పాటించడం లేదు. నిష్పాక్షిక విధానాలను పాటిస్తోంది. విశాల ప్రపంచాన్ని తన క్షేత్రంగా పరిగణిస్తోంది. వర్తమాన ప్రపంచంలో విజయవంతమైన ఆర్థికవ్యవస్థల స్వభావాలు, లక్షణాలు ఇవేనన్న సత్యాన్ని మనం విస్మరించకూడదు ఆస్ట్రేలియాలో అసాధారణ విజయం సాధించిన టీమ్ ఇండియా మరో ప్రత్యేక లక్షణం యువప్రతిభకు విస్తృత అవకాశాలు కల్పించడమేనని చెప్పితీరాలి. ఇప్పుడు ప్రతి భారతీయ క్రికెట్‌జట్టు కూడా 19 ఏళ్ళ వయస్సు లోపు క్రికెట్ లీగ్‌ల నుంచి సీనియర్ హోదాకు ఒక్కసారిగా ఎదిగిన క్రీడాకారులను తప్పక కలిగి ఉంటోంది. ఈ తరంవారు ఫాస్ట్‌ఫార్వర్డ్ రీతిలో దూసుకువెళుతున్నారు మరి. ఈ మేలు మార్పునకు కొద్ది సంవత్సరాలుగా అండర్ 19 క్రికెట్ టీమ్‌ల కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రావిడ్ తదితరులు ప్రధాన కారకులని చెప్పవచ్చు. జనాభా లబ్ధిని గుర్తించి, వినియోగించుకోవడంలో క్రికెట్‌రంగమే ఇతరరంగాలకంటే చురుగ్గా ఉందనడంలో సందేహం లేదు. రాజకీయరంగంలో పరిస్థితులు ఇందుకు పూర్తిగా భిన్నం. కొత్తతరానికి చోటు కల్పించడంలో ఆ రంగంలో ఇప్పటికీ ఒక ఊగిసలాట ధోరణి బలంగా ఉన్నది. యువనేతలను ప్రోత్సహించేందుకు పలు పార్టీల పెద్దలు సంకోచిస్తున్నారు. అయితే భారతీయ జనతాపార్టీ మాత్రం ఇందుకు ఒక మినహాయింపు అని చెప్పవచ్చు. దేశవ్యాప్తంగా యువనేతలను ప్రోత్సహించడంలో ఆ పార్టీ మిగతా పార్టీల కంటే ముందున్నది. 30 సంవత్సరాల వయస్సు లోపు ఓటర్లు బీజేపీ పట్ల ఎక్కువగా ఆకర్షితులు కావడానికి ఆ ప్రోత్సాహం ఒక పాక్షిక కారణమని చెప్పవచ్చు. ఎటువంటి భయసంకోచాలకు తావివ్వకుండా సంపూర్ణ స్వేచ్ఛతో ఆడడమే ఆస్ట్రేలియాలో చరిత్రాత్మక విజయం సాధించిన భారతీయ క్రికెట్‌జట్టు విశిష్ట లక్షణం. క్రీడాకారులకు ఆర్థికభద్రత ఉండడమే ఇందుకొక పాక్షిక కారణం. అయితే క్రీడాకారుల లక్ష్యశుద్ధి కూడా వర్తమాన క్రికెట్‌ను నిర్ణయాత్మకంగా తీర్చిదిద్దుతోంది. క్రికెట్‌రంగంలో వృద్ధిచేసుకునేందుకు ఓటుబ్యాంకులు ఏవీ లేవు. సంకుచిత ప్రయోజనాల కోసం విభేదాలు రెచ్చగొట్టేందుకు, చీలికలు సృష్టించేందుకు ఆస్కారం లేదు. మన రాజకీయాలకు ఇది పూర్తిగా భిన్నమైనది. ఆ రంగం స్వార్థపరత్వానికి నెలవు. అది అంతకంతకూ పెరిగిపోతోంది. వర్తమాన భారతీయ రాజకీయ చర్చల తీరుతెన్నులను ప్రభావితం చేస్తున్న హిందూ–ముస్లిం మత సంకుచితత్వం క్రికెట్‌రంగంలో ఏమాత్రం లేదు. ఇదొక సంతోషకరమైన పరిస్థితి. కనుకనే పలు మతాల సమ్మేళనమైన మన పురా నవ జాతి బహుళత్వ విలువలు, సంప్రదాయాలను మన క్రికెట్ టీమ్ పరిపూర్ణంగా ప్రతిబింబిస్తోంది. మరింత మెరుగైన, సమైక్య భారతావనికి ప్రతీకగా భాసిల్లుతున్న టీమ్ ఇండియా స్ఫూర్తిని మనం గౌరవించి, అనుకరించాలి. తాజా కలం: విజయోల్లాసంలో ఉన్న మొహమ్మద్ సిరాజ్, 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైన రిషబ్ పంత్‌ను అమాంతం ఎత్తుకోవడాన్ని వీక్షించినప్పుడు భావోద్విగ్నతకు గురికాకుండా ఎవరు ఉండగలరు? హైదరాబాద్‌కు చెందిన సిరాజ్ ఆస్ట్రేలియాలో ఉన్నప్పుడు తండ్రి చనిపోయాడు.

ఈ విషయం తెలిసినప్పటికీ దేశానికి విజయం సాధించాలన్న జనకుని స్వప్నాన్ని నిజం చేసేందుకు టెస్ట్ సిరీస్‌లో సిరాజ్ కొనసాగాడు. 13 వికెట్లను పడగొట్టి ఆ సిరీస్‌లో అత్యధిక వికెట్లను తీసుకున్న క్రికెటర్ అయ్యాడు. గత సంవత్సరాంతంలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నగర ముస్లింల దేశభక్తిని శంకిస్తూ విషప్రచారం జరిగింది. టీమ్ సహచరులు 'మియా భాయి'గా పిలిచే సిరాజ్, ప్రజలను మత ప్రాతిపదికన పరిగణనలోకి తీసుకునే అస్తిత్వ రాజకీయాల అనాగరిక వైఖరులను బహిర్గతం చేశాడు. క్రికెట్ చేసిన ఈ మేలుకు భగవంతునికి ధన్యవాదాలు చెబుదాం!

# నడయాడుతున్న స్వరార్ణవం



'నాద సుధార్ణవ అన్నవరపు రామస్వామి నాకు సహాధ్యాయి. వాయులీనంలో లీనమై సునాదాన్ని వశీకరణ చేసుకున్న ధీశాలి. తనను తానెరిగిన ఆధ్యాత్మికుడు, అందరికీ అసూయ గల్గించే అసహాయశూరుడు. కులమతాల కతీతుడు. సర్వజన శ్రేయోభిలాషి. తననూ, తన ప్రతిభను, తన సంపత్తినీ సర్వం తన సద్గురువుకు మనసారా అర్పించే త్యాగి. త్యాగరాజ సంగీత వంశీయుడు'. **మంగళంపల్లి బాలమురళీకృష్ణ**

'సద్గురువు మద్గురుని అనగా నిను శ్రుతి జేసితి గొంతెత్తి పాడు నా వాయులీనమా! గళమెత్తి స్వరహేల నాట్యమాడుమా!' అంటూ వాయులీనాన్ని పసి పాపలా ఒడిలో ఉంచుకుని, దానిని కాసేపు లాలిస్తూ, మరి కాసేపు ఉరకలెత్తిస్తూ, ప్రతి స్వరచాలనంలో, శ్రవణంలో పరవశిస్తూ పలికించే తీరు గమనిస్తే ఆయన దానితో రహస్య సంభాషణ చేస్తున్నారా అనిపిస్తుంది. ఆయన చేతిలో వాయులీనం పోయే హొయలులో పాట వినిపిస్తుంది. స్వరం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది. ఆ మాంత్రికుడే 'నాదసుధార్ణవ' అన్నవరపు రామస్వామి. ఈ వాయులీన విద్వన్మణి వేళ్ళ కొనల లాలనకు వాయులీన తంత్రులు స్వరార్ణవ బిందువులు చిందిస్తుంటే, ధాతుమాతువులు జలపాతంలా జాలువారే అలౌకిక స్థితి రసికజనులకు అనుభవైకవేద్యం. సప్తస్వరాల సాక్షిగా, త్రికరణశుద్ధిగా రామస్వామి తన గురువైన 'గాయక సార్వభౌమ' కీర్తిశేషులు పారుపల్లి రామకృష్ణయ్యగారి నుంచి పుణికిపుచ్చుకున్న బాణీకి స్వరవారసులు. గురుమార్గాన్ని అనుసరించడంలో మచ్చలేని అన్నవరపువారి వినయం స్వరజీవనాన్ని అభిలషించే వారికి అక్షరాలా అనుసరణీయం.

1926 ఆగస్టు 7వ తేదీన అన్నవరపు పెద్దయ్య, శ్రీమతి లక్ష్మీదేవిల స్వరాల పంటగా జన్మించిన అన్నవరపు రామస్వామి 13 ఏళ్ళ పసి వయసులోనే అంటే 1939 నాటికే ప్రముఖ వాయులీన వాద్యకళాకారునిగా వెలుగులోకి వచ్చారు. స్వరతారలు తళుకుమనే వినీలాకాశంలో ఆయన గత 82 ఏళ్ళుగా రసికజనులను అలరిస్తూ ధ్రువతారగా నిలిచారు. సంగీత కుటుంబంలో జన్మించిన రామస్వామి తమ అన్నగారైన అన్నవరపు గోపాలం ప్రేరణతో సంగీతాభ్యాసం ప్రారంభించారు. మాగంటి జగన్నాథం చౌదరి దగ్గర తొలిసారి సప్తస్వరాలతో స్వరం సరిచేసుకుని, ఆ తర్వాత పారుపల్లివారి దగ్గర స్వరాభ్యాసానికి ఉపక్రమించారు. 'ఆయువారం దొరకనపుడు కడుపులో కాళ్ళు పెట్టుకుని పడుకున్నా ఏనాడూ పాఠం మానలేదు. ఆ పట్టుదల, పారుపల్లివారి శిక్షణే అక్షరం ముక్క రాని నా జీవితం సుఖంగా వెళ్ళదీయడానికి కారణభూతమయ్యాయి' అని రామస్వామి ఎంతో ఆర్ద్రంగా తమ జ్ఞాపకాల పుటల్లోకి వెళ్ళి గుర్తు చేసుకుంటారు. 1948 నవంబరులో విజయవాడలో పారుపల్లి తీవ్ర ప్రయత్నాల అనంతరం ఆరంభమైన ఆకాశవాణి కేంద్రం ప్రారంభోత్సవానికి ఆరు రోజులముందు రామస్వామి నిలయవిద్వాంసులుగా నియమితులయ్యారు. 'పారుపల్లివారు విద్యనిచ్చారు. ఆకాశవాణి ఉద్యోగమిప్పించి అన్నం పెట్టింది.' అని రామస్వామి తమ గురువును చెమ్మగిల్లిన కళ్ళతో గుర్తు చేసుకుంటారు. ఆకాశవాణిలో 38 ఏళ్ళ సుదీర్ఘ కాలం స్వరసేవలందించి 1986లో రామస్వామి ఎంతో సంతృప్తిగా పదవీవిరమణ చేశారు. 'గత 50 ఏళ్ళకు పైగా తీగ సాగిన మా స్వరానుబంధంలో రామస్వామిగారు నాకు పది వేల కార్యక్రమాలకు పైగా వాద్యసహకారాన్నందించారు' అని మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఒక సందర్భంలో సభాముఖంగా వెల్లడించారు. కర్ణాటక సంగీతంలో ఉద్దండులైన అరియకుడి రామానుజ అయ్యర్, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, జి.ఎన్.బి., నేదునూరి కృష్ణమూర్తి, ఎమ్మెస్ సుబ్బులక్ష్మి, ఓలేటి వెంకటేశ్వర్లు, మహారాజపురం సంతానం, విశ్వనాథ అయ్యర్ తదితరులు ఎందరికో వాయులీన సహకారాన్నందించిన ఘనపాఠీ అన్నవరపు రామస్వామి. హిందూస్తానీ సంగీత రంగంలో సైతం సుప్రసిద్ధులైన వినాయకరావు పట్వర్ధన్, భీంసేన్ జోషి, సరస్వతి రానె, గంగూబాయ్ హంగల్, హీరాబాయ్ బరోడేకర్ తదితర ప్రసిద్ధ విద్వాంసులకు వాద్యసహకారమందించారు. పారుపల్లి తర్వాత స్వరప్రపంచానికి ఎందరో గాయకులు, గాయనీమణులు, వాయులీన, వీణ, వేణువు, క్లారినెట్ వాద్య కళాకారులను అందించిన ఘనత రామస్వామిగారిదే. ఆయన బోధించే తీరు ఎంతో విశిష్టంగా ఉంటుంది. శిష్యుల గాత్రధర్మానికి అనువైన సంగతులు ఉన్న రచనలను ఎన్నుకుని నేర్పేవారు. ఎన్నో ఏళ్ళుగా రామస్వామి విజయవాడలోని తమ స్వగృహంలో ఆసక్తి గలవారికి ఉచితంగా, గురుకుల పద్ధతిలో, తమ గురుమార్గాన్ని అనుసరిస్తూ సంగీత శిక్షణనిస్తున్నారు. రామస్వామి అందుకున్న బిరుదులు, సత్కారాలు, సన్మానాల జాబితా అనంతం. బిరుదులకు అతీతమైన ప్రతిభ, శేముషి వారి సొంతం. స్వరభారతి అనుగ్రహం. దేశంలోని వివిధ సంగీతసభలు, సాంస్కృతిక సంస్థలు ఆయనను బిరుదులతో ముంచెత్తాయి. 'నాద సుధార్ణవ, వాయులీన కళా కౌముది, వాద్యరత్న, వాయులీన వాద్యవిద్యా విశారద, కళాసరస్వతి, కళాభారతి, సంగీతరత్న' ఆయన అందుకున్న బిరుదులలో కొన్ని. వివిధ ప్రతిష్ఠాత్మక సంస్థలలో, విశ్వవిద్యాలయాల్లో ఆయన సభ్యులుగా, సలహాదారులుగా ఉన్నారు. 'ఏ విద్య అయినా పుష్కరం నేర్చుకోవాలి. గీతం, వర్ణంలోనే సంగీతం ఉంది. నిరంతర కృషి చేయాలి. మౌలిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి'– ఇది, స్వరాన్ని వశం చేసుకుని, స్వరాశ్వాలపై స్వారీ చేయాలనుకునే యువ సంగీత కళాకారులకు రామస్వామి ఇచ్చిన విలువైన సలహా. 'నాద సుధార్ణవ' అన్నవరపు రామస్వామి నాకు సహాధ్యాయి. ప్రియతమ సోదరుడు. ఇంచుమించు అయిదు దశాబ్దాల మిత్రుడు, వ్యక్తిగా నేను గౌరవించే ఆప్తుడు. రామునికి గల గుణ సంపత్తి గలిగిన సంపన్నుడు. వాయులీనంలో లీనమై సునాదాన్ని వశీకరణ చేసుకున్న ధీశాలి. సద్గురు కటాక్షాన్ని నమ్మిన బంటుగా, వాయుపుత్రుడు గురుభక్తితో సాధించలేనిది లేదని నిరూపించిన మార్గదర్శి. అజాతశత్రువు. శిష్యుల పురోభివృద్ధి కాంక్షించే సద్గురువు. తను ఎవరికి పక్క వాయిద్యం వాయించినా తను లొంగి, ముఖ్యగాయకునికి అండగా నిల్చి రక్తిని కలిగించే అనురాగ స్వభావి. నాద సుధార్ణవుడు, పండిత పండితుడు, తనను తానెరిగిన ఆధ్యాత్మికుడు, అందరికీ అసూయ గల్గించే అసహాయశూరుడు. కులమతాల కతీతుడు. సర్వజన శ్రేయోభిలాషి. తననూ, తన ప్రతిభను, తన సంపత్తినీ సర్వం తన సద్గురువుకు మనసారా అర్పించే త్యాగి. త్యాగరాజ సంగీత వంశీయుడు. తనకు సోదరుడు అయినందుకు గర్వించి, నా అగ్ర సోదరునిగా, నా శ్రేయోభిలాషిగా నా గౌరవాన్ని సాదరంగా, ప్రేమపురస్సరంగా అర్పించి అంజలిస్తున్నాను' అన్నారు మంగళంపల్లి బాలమురళీకృష్ణ%– –% 1986లో విజయవాడలో జరిగిన అన్నవరపు రామస్వామి షష్టిపూర్తి సభలో. నవనవోన్మేషమైన నాదసుధార్ణవులు రామస్వామి శిఖరాయమానమైన స్వరప్రభలకు ఇంతకంటె దీటైన అక్షరాంజలి ఏముంటుంది?

# కళాకారులను ఆదుకోవాలి

:రాష్ట్ర డాన్స్ అండ్ డైరెక్టర్ అసోసియేషన్





**కారంపూడి, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ పోక్స్ సినీ డాన్సర్స్ మరియు డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో పలువురికి పదవీబాధ్యతలు నియమించారు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నాగిరెడ్డి ఇంద్రసేనారెడ్డి కారంపూడి మండల డాన్స్ & డైరెక్టర్స్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ గా తండా బాషా (టిక్కా) ని మరియు మండల సెక్రటరీగా షేక్ ఖాసింసైదాలను నియమించినట్లు రాష్ట్ర పోక్స్ సినీ డ్యాన్స్ డైరెక్షన్స్ అసోసియేషన్స్ కమిటీ వారు ఈ సందర్భంగా తెలిపారు పదవులు పొందిన వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా మండల డాన్స్ మరియు డైరెక్టర్స్ అసోసియేషన్స్ కమిటీ వారు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు యువకులు సిద్ధం



**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్:** మరి కొన్ని రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో గోనెగండ్ల గ్రామంలో యువకులు ఎన్నికలలో పాల్గొనబోతున్నాం.కుల,మత,వర్గాలకు వ్యతిరేకంగా ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాం. ఊరి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నాం.కానీ కనీసం ఊరి సమస్యను కూడా తీర్చకుండా విలాస జీవితాలు బ్రతుకుతున్నారు. వాటన్నింటికి చరమ గీతం పాడబోతున్నాం.కాబట్టి గ్రామంలోని యువకులు అందరూ మాకు మద్దతు తెలుపగలరని కోరుకుంటున్నాం.ప్రజలందరూ కూడా గోనెగండ్ల అభివృద్ధి కోసం యువకులు వెళ్తున్న దారిలో ప్రజలందరూ నడవాలని కోరుకుంటున్నా.మన ఊరి అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరుకుంటున్నాం.

# మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కృష్ణా జిల్లా సెక్రటరీగా నియామకం



**విజయవాడ, ప్రజాపాలన :** సమాజంలో అమాయకులైన ప్రజలు మోసాలకు గురికాకుండా కాపాడేందుకే మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఏర్పాటు చేయబడింది అందుకు కృష్ణాజిల్లా సెక్రెటరీగా మద్దూరు శ్రీనివాస రావు ని నియమించబడిన ఉత్తర్వులు జారీచేశారు అని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు వ్యవస్థాపకులు సింగమల వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు ని ప్రతి ఒక్కరూ ముందుండి నడిపించాలని కోరారు చిన్నతనం నుంచి కష్టపడే మనస్తత్వం కలిగిన నీతిగా నిజాయితీగా ఉంటూ నిక్కచ్చిగా మాట్లాడటం తను చేపట్టిన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అలుపెరగని పోరాటం చేస్తూ ఉండటం వంటి పనులు పలు అంశాలతో పాటు క్రమశిక్షణతో పాత్రికేయ విధినిర్వహణలో అంకితభావంతో పనిచేయటం ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలు గుర్తించి మానవ హక్కుల పరిరక్షణ కృష్ణాజిల్లా సెక్రటరీగా అప్పగిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు సింగమల వెంకటరమణయ్య పేర్కొన్నారు మద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. నెల్సన్ మండేలా మదర్ తెరిసా మహా మహా ను బావుల ఆదర్శాలకు అనుగుణంగా ప్రజల సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య-పరిష్కారం అయ్యేంతవరకు పనిచేస్తానని తెలిపారు.

# నామినేషన్ కేంద్రాలు పరిశీలన



బాపట్ల నియెజకవర్గంలోని నామినేషన్ కేంద్రాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తున్న డి.ఎస్ .పి శ్రీనివాసరావు,బాపట్ల రూరల్ సి.ఐ. శ్రీనివాస రెడ్డి, అధికారులు

బాపట్ల, ప్రజాపాలన

# అంకితభావంతో పనిచేయడమే ఉపాధ్యాయ వృత్తి ధర్మం:యుటిఎఫ్





**గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లలో పేద బడుగుబలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుకొనే ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు: ఎల్లప్ప,జిల్లా కార్యదర్శి:నవీన్ పాటిల్ గారు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బస్టాండ్)ఆవరణంలో యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు: డీ.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యస్.నరసిం హులు, పి.జిక్రియా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది అలాంటి వృత్తిలో ఉండటం అదృష్టంగా భావించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికీ కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.

తదనంతరం గోనె గండ్ల మండలంలో గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా,యుటిఎఫ్ కార్యకర్తలుగా సేవలందించి పాఠశాలల అభివృద్ధికీ, సంఘ అభివృద్ధికీ కృషి చేసి గతవారంలో జరిగిన బదిలీల్లో బదిలీపై వేరే మండలానికి వెళ్ళిన వారు సుమారు 16మంది (శాంతిరా జు,రంగన్న,రాముడు, స్వామిదాసు, సంజీవరాజు, పావని, లక్ష్మీ, ధన లక్ష్మి,మన్సూర్, బడేసాబ్, పద్మ, నజీర్,విజయ్ చంద్ర,రామ మనోహర్, రాముడు) ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(ఏపీ యుటిఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కె.వినోద్ కుమార్ గారు హాజరై బదిలీపై వెళ్ళిన వారిని సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడి ఉపాధ్యాయులుగా మనం ఎక్కడ పనిచేసినా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు దావీదు, కాసయ్య, చంద్రపాల్, రామ్మోహన్,శంకర్ నాయక్, రాఘవేంద్ర,లింగన్న, బాబు, తాజుద్దీన్, మద్దిలేటి, రవి, లలిత, స్వర్ణమంజుల,పద్మ మొదలగువారు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ మేకల జాన్ బాబు




**తాడేపల్లి, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామానికి చెందిన మేకల జాన్ బాబును ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసి దేవానంద్ నియమించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుడిసి దేవానంద్ నేడు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీని ప్రకటించడం జరిగింది . గతంలో తాడేపల్లి మండలం లో బీజేపీ పార్టీలో కీలకమైన బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మరియు ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పార్టీకి సేవలు అందించిన జాన్ బాబుకు ఆంధ్రప్రదేశ్ అధిష్టానం మేకల జాన్ బాబుని ఆరు జిల్లాల తో ఉన్న కోనసీమ జోనల్ ఇంచార్జ్ గా ప్రకటించడం జరిగింది .ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతాపార్టీ అని అటువంటి పార్టీలో పని చేయడం గర్వంగా ఉందని భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాలను అనుసరించి పార్టీ అభివృద్ధి కోసం మరియు పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ నేతృత్వంలో పార్టీని విజయపథంలో నడిపించుటకు తన వంతుగా కృషి చేసి బిజెపి, జనసేనతో కలసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజుకు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ కు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షు లు పాటిబండ్ల రామకృష్ణకు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల కిషోర్ బాబుకు రాష్ట్ర కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంకు ధన్యవాదాలు తెలుపుతూ తనతోపాటు ఎంపిక కాబడిన బిజెపి రాష్ట్ర ఎస్ సి మోర్చా నేతలం దరికీ అభినందనలు తెలియజేశారు.

# మెగాఫ్యాన్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్ :** గోనెగండ్ల మెగాఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మిగనూరు మెగాఫ్యాన్స్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ గోనెగండ్ల మండల అధ్యక్షులు మాలిక్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు, అనంతరం రాహుల్ సాగర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గోనెగండ్ల మెగాఅభిమానుల ప్రోత్సాహం మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే ఉత్సాహాన్ని కలిగించేలా చేస్తున్నారని అన్నారు, గొప్ప గొప్ప మహనీయులను ఆదర్శంగా తీసుకొని తమ అభిమాన హీరో చిరంజీవి చేస్తున్న రక్తదానం,నేత్రధానం, వంటి కార్యక్రమలు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు, చిరంజీవి చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని వారి అభిమానులుగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేద్దామని అభిమాన సేవా సమితి సభ్యులకు పిలుపునిచ్చారు, ఇప్పటివరకు చేసిన కార్యక్రమలకంటే రెట్టింపు కార్యక్రమాలు చేసేలా ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మెగాఫ్యాన్స్ సేవా సమితి సభ్యులు,చాంద్ బాషా, రంగస్వామి, మునిస్వామి, వలి,ఆచారి పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం : ఎంపీడీవో



**పొన్నూరు, ప్రజాపాలన :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిబంధనలు ప్రకారం జరిగేలా జాగ్రత్తలు వహించాలని పొన్నూరు ఎంపిడివో అత్తోట దీప్తి వి ఏ ఓ,వి ఆర్ ఓ ఇతర పంచాయతీ సిబ్బందితో శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల సమీక్షా సమావేశం లో ఆదేశించారు. ముఖ్యంగా శాంతిభద్రతలు కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం పక్కాగా తయారు చేసిన ప్రణాళికలు ప్రతి ఒక్కరూ పరిశీలించాలని సూచించారు. ఇంచార్జి తహశీల్దార్ కేసవ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రూరల్ సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ తప్పనిసరి యన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ నిఘా ఏర్పాటు చేశామన్నా రు. ముందస్తు చర్యల్లో భాగంగా రౌడి షీటర్ లను బైండోవర్ చేశామన్నారు.మద్యం అక్రమ విక్రయాలు ,రవాణా పై పటిష్ఠ నిఘా ఉంచామన్నారు. ఎన్నికలు జరిగే గ్రామాల్లో 144 సెక్షన్ తో పాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందన్నారు. నామినేషన్ సమయం లో ఊరేగింపులు ,డీజేలు ఏర్పా టుకు అనుమతి తీసుకోవాలన్నారు. సమస్యలు సృష్టిస్తే వారిపై నాన్ బెయిల్ కేసులు రౌడి షీట్లు తెరుస్తా మని హెచ్చరించారు.ఈ సమావేశం లో రూరల్ ఎస్.ఐ. భాగ్య రాజు, మండల ఇ ఓ పి ఆర్ డి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం



**కారంపూడి, ప్రజాపాలన :** పల్స్ పోలియో కార్యక్రమం పై మండల స్థాయి టాస్ఫోర్స్ కమిటీ సమావేశము టాస్ఫోర్స్ కమిటీ చైర్మన్ మండల తాసిల్దార్ జె ప్రసాద్ రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి బాలునాయక్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గల్లా రవి కృష్ణ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య వైద్యాధికారి డి బాల కిషోర్ నాయక్ మరియు అంగన్వాడి సూపర్వైజర్ హెల్త్ సూపర్వైజర్ పట్టాభి వివిధ గ్రామాల ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు ది 31 జనవరి 2021 వ తేదీన జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని మండలంలోని ప్రతి ఒక్క బిడ్డకు అనగా 5 సంవత్సరముల లోపు పిల్లలకు తప్పక రెండు చుక్కల పోలియో ముందు ఇప్పించగలరని కోరడమైనది పోలియో వ్యాధి గురించి వ్యాధి లక్షణాలు గురించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఏర్పాట్ల గురించి మండల కమిటీ చర్చించడం ఐనది ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల తాసిల్దార్ ప్రసాద రావు గారు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం నూరు శాతం విజయవంతం చేయాలని ఆరోగ్య సిబ్బందికి ఆశలకు తెలియజేశారు.

# ఒరిజినల్ సర్టిఫికెట్లు పోగొట్టుకున్న విద్యార్థి

**గుడ్లవల్లేరు, ప్రజాపాలన:** మండలంలోని నీలకంటేశ్వరపురానికి చెందిన కోంద్రు బాలాజీ అనే యువకుడు ఎంతో పేదరికంలో ఉండి కూడా కష్టపడి చదువు కుంటూ డిగ్రీ పూర్తి చేశాడు.నేడు ఉన్నత చదువుల కొరకు దరఖాస్తు చేసుకునే నిమిత్తం ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుండి గుడ్లవల్లేరు జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళాడు. అక్కడికి వెళ్లి చూడగా మార్గమధ్యంలో అతను చదివిన పదవ తరగతి ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు జిరాక్స్ తీసుకోవాలి అని సదరు పరిశీలించగా ఒరిజినల్ సర్టిఫికెట్లు కనిపించక పోయే సరికి ఆ విద్యార్థి తీవ్రంగా ఆందోళనకు గురై గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ సర్టిఫికెట్లు దొరికిన వారు సదరు గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ కి గాని కోంద్రుబాలాజీ (ఫోన్ నంబరు. 9502824417)కిగాని తెలపగలరు.

# ఏకగ్రీవాలకు సహకరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించండి :గేరా సుబ్బయ్య



**పొన్నూరు, ప్రజాపాలన :** ఏకగ్రీవాలకు సహకరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏకగ్రీవాల వల్ల గ్రామాల్లో మద్యం, డబ్బు వల్ల ఏర్పడే వివాదాలు అరికట్టవచ్చన్నారు. ప్రజాధనం వృధా అవ్వకుండా కాపాడు కోవచ్చని పేర్కొన్నారు. ఏకగ్రీవాలు చేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో గ్రామాల అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పల్లెల్లో సామరస్య వాతావరణం ఏర్పడుతుందన్నారు.రాజకీయంగా గ్రామాలకు మంచి గుర్తింపు వస్తోందని వెల్లడించారు. పార్టీలకతీతంగా జరిగే ఏకగ్రీవాల వల్ల ప్రశాంత వాతావరణం పరిఢవిల్లుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు అనివార్యమైతే అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు.ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అందరి సహకారం ఉండాలన్నారు.కరోన దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును గ్రామాల తల రాతలు మార్చేలా చూడాలని చెప్పారు.విధి నిర్వహణలో అధికారులకు ,సిబ్బందికి సహకరించాలని కోరారు.

# తొలిరోజు తొమ్మిది నామినేషన్లు

**పొన్నూరు, ప్రజాపాలన :** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల తొలి రోజు 9 నామినేషన్లు దాఖలైనట్లు మండల అభివృద్ధి అధికారి ఎన్నికల అత్తోట.దీప్తి తెలిపారు. మండల పరిధిలోని కొండమూది సచివాలయంలో 2 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ లు ,బ్రాహ్మణ కోడూరు సచివాలయంలో మునిపల్లె గ్రామానికి చెందిన 4 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ లు ,ఒక వార్డు నెంబర్ నామినేషన్, మాచవరం సచివాలయంలో చిన ఇటికంపాడు గ్రామ సర్పంచ్ 2 నామిమేషన్‌లు దాఖలు అయ్యాయని వివరించారు.

# త్వరలో గార్డులు లేని రైళ్లు



**విశాఖపట్టణం, జనవరి 29, (ప్రజాపాలన) :** రైలు సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడంలో కీలకంగా వ్యవహరించే వారిలో ముందు వరసలో ఉండే గార్డుల వ్యవస్థ త్వరలోనే కనుమరుగు కానుంది. రోజురోజుకు అందుబాటులోకి వస్తున్న సాంకేతిక వ్యవస్థ మరింత సురక్షిత రవాణాకు సాయపడనుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రైల్వే.. గార్డుల స్థానాన్ని భర్తీచేస్తోంది. ఇప్పటికే తూర్పు కోస్తా రైల్వేలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ విధానం విజయవంతం అయింది. త్వరలోనే వాల్తేరు డివిజన్‌లో ప్రయోగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కొత్త వ్యవస్థ సఫలీకృతమైతే గార్డులను ఇతర స్థానాల్లో భర్తీ చేయనున్నారు. రైలు పట్టాలపై సురక్షితంగా పరుగులు తీయాలంటే గార్డులు కచ్చితంగా అవసరం. సంప్రదాయంగా భారతీయ రైల్వేలో గార్డులే కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు వారి స్థానంలో సాంకేతికత అమలు కాబోతోంది. ఎండ్ ఆఫ్ ట్రైన్ టెలిమెట్రీ (ఈవోటీటీ) అమలుకు రైల్వేశాఖ శ్రీకారం చుట్టింది. ఈస్ట్‌కోస్ట్ జోన్‌లో గతనెల ఈవోటీటీని ప్రయోగాత్మకంగా ప్రారంభించగా.. గూడ్స్ ట్రైన్ గార్డు లేకుండా వందల కిలోమీటర్లు సురక్షితంగా ప్రయాణం సాగించింది. రైలును భద్రంగా నడిపించే గార్డు నిర్వర్తించే ప్రతి బాధ్యతను ఈవోటీటీ విజయవంతంగా చేపడుతోంది. రైలు చివరి బోగీలో ఈవోటీటీ పరికరాన్ని ఏర్పాటు చేస్తారు. లోకోపైలట్‌కు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సురక్షితంగా అందిస్తుంటుంది. గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్), గ్లోబల్ సిస్టమ్ ఫర్ మొబైల్ కమ్యూనికేషన్ (జీఎస్ఎం) ద్వారా ఇది పనిచేస్తుంది. ముందు భాగంలో ఏర్పాటు చేసిన పరికరం ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం పైలట్‌కు అందుతుంది. దీనికి ఆటోమేటిక్ స్విచ్ విధానం ఉంది. ట్రాక్ వ్యవస్థలో ఏవైనా మార్పులు కనిపించినా, ఏదైనా ప్రమాదం జరగకుండా ముందే.. దూసుకుపోతున్న రైలును ఆపేలా ఎయిర్ బ్రేక్ ఈవోటీటీ అదనపు సౌకర్యం. బ్రేక్ పవర్ ప్రెజర్‌ను లోకోపైలట్ నియంత్రించేలా ఎయిర్ బ్రేక్ ఉపయోగించి రైలు ఆపవచ్చు. తూర్పు కోస్తా రైల్వే జోన్ పరిధిలో ప్రయోగాత్మకంగా విజయవంతమైన ఈ అత్యాధునిక వ్యవస్థను త్వరలోనే జోన్‌లో భాగమైన వాల్తేరు డివిజన్‌లోనూ పరిశీలించనున్నారు. గూడ్స్ రవాణాపై విశాఖ రైల్వే స్టేషన్ నుంచి ఈవోటీటీ ప్రయోగాన్ని అమలు చేస్తామని డివిజన్ అధికారులు తెలిపారు. భద్రతకు భంగం కలగకుండా, రైల్వేపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గించేలా ఈవోటీటీ పరికరం తయారు చేశారని చెప్పారు. ఈ విధానం పూర్తిస్థాయిలో అమలైతే గార్డుల అవసరం ఉండదని, గార్డులను వివిధ విభాగాలకు బదిలీ చేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ అత్యాధునిక పరికరం లోకోపైలట్ స్థైర్యానికి కొత్త ఊపిరి పోస్తుందని పేర్కొన్నారు.

# మమతకు తెలియని దడ



**కోల్ కత్తా, జనవరి 29 (ప్రజాపాలన) :** మమతను బెంగాల్ టైగర్ అంటారు. దేనికీ దడుపు ఉండదు. వెరపు ఉండదు. తన మీద తనకు అత్యంత విశ్వాసం. అదే ఆమెను గెలుపు గుర్రాలను ఎక్కిస్తుంది. పదేళ్లుగా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న మమత బెనర్జీ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను నందిగ్రామ్ నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. మామూలుగా బలమైన అభ్యర్థి ఉన్న చోట ఎవరూ పోటీ చేయడానికి సాహించరు. కానీ మమత బెనర్జీ అందుకు అతీతం. మమత బెనర్జీ భవానీపూర్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎప్పుడూ ఆమె ఒక స్థానం నుంచే పోటీ చేస్తారు. అయితే ఈసారి మమత బెనర్జీ భవానీపూర్ తో పాటు నందిగ్రామ్ నుంచి కూడా పోటీ చేస్తానని ప్రకటించి ప్రత్యర్థులకు ఒకింత సవాల్ విసిరారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. నిజానికి భావానీపూర్ మమత బెనర్జీకి సేఫ్ ప్లేస్. పదేళ్ల నుంచి అక్కడి నుంచే మమత బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నందిగ్రామ్ లో పదేళ్ల నుంచి సువేందు అధికారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన మొన్నటి వరకూ టీఎంసీలో అగ్రనేత. మమత బెనర్జీకి కుడిభుజంలా వ్యవహరించారు. అయితే బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ కు పడిపోయి ఆయన బీజేపీలో చేరారు. తనను వీడి ప్రత్యర్థి పార్టీలోచేరిన సువేందు అధికారికి మమత బెనర్జీ జర్క్ ఇచ్చేందుకే నందిగ్రామ్ లో పోటీ అని ప్రకటించారంటున్నారు. సువేందు అధికారికి నందిగ్రామ్ నియోజకవర్గంలో మంచిపట్టుంది. అయినా పోటీకి దిగుతానని మమతబెనర్జీ ప్రకటించారంటే ఆయనను ఆ ఒక్క నియోజకవర్గానికే కట్టడి చేయాలన్న వ్యూహమేనంటున్నారు. మమత బెనర్జీ పోటీ చేస్తే ఖచ్చితంగా సువేందు అధికారి ఒకింత నియోజకవర్గానికే పరిమితం కావాల్సి వస్తుంది. మిగిలిన నియోజకవర్గాలపై దృష్టి పెట్టే వీలుండదు. అందుకే మమత బెనర్జీ కష్టమైన, క్లిష్టమైన నియోజకవర్గంలో పోటీ చేసేందుకే రెడీ అయ్యారు. ఒకరకంగా ఇది ఇద్దరికీ ప్రతిష్టాత్మకమైనదే కావడంతో ఆసక్తికరంగా మారింది.

# పవన్ వర్సెస్ జగన్



**ఏలూరు, జనవరి 29, (ప్రజాపాలన) :** టు సీఎం జగన్.. ఇటు పవర్ స్టార్ పవన్ కల్యాన్ సైలెంట్ గానే ఉన్నారు. జనసేన లీడర్లు కూడా ఇన్నాళ్లూ సైలెంట్ గానే ఉన్నా.. పంచాయితీ ఎన్నికల విషయంలో బానే మూవ్ అవుతున్నారు. ఎన్ని సీట్లు వస్తాయి.. అసలు ఎంత మంది పోటీ చేస్తారు అనే విషయం పక్కన పెడితే.. వైసీపీ పై వాయిస్ రెయిజ్ చేస్తోంది జనసేన పార్టీ. గ్రౌండ్ లెవల్లో వైసీపీ చేస్తున్న బెదిరింపుల గురించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది జనసేన. దీనిపై గవర్నర్ ని కలిసిన లీడర్లు.. విషయం వివరించాం అంటున్నారు. యాక్చువల్ గా అయితే.. పంచాయితీ ఎన్నికల్లో జనసేన గప్ చుప్ గానే ఉంటుంది అనుకున్నారు. ఆ పార్టీకి ఏపీలో కేడరూ లేదు.. లీడర్లూ లేరు అనేది అందరి వర్షన్. కానీ.. ఉనికి కాపాడుకునే విషయంలో ఎక్కడా తగ్గడం లేదు. ఇప్పుడు ఏపీలో.. పంచాయితీ ఎన్నికల హీట్ ఉంది కదా. ఆ హీట్ మొత్తం ఏకగ్రీవాలపైనే నడుస్తోంది. బెదిరింపులకి దిగుతూ.. ఏకగ్రీవాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని.. వైసీపీ పై అన్ని పార్టీలూ సీరియస్ గానే ఉన్నాయి. ప్రస్తుతం వైసీపీ అధికారంలో ఉంది. సో.. ఆ పార్టీ ఆడింది ఆటగా.. పాడింది పాటగా నడిపించాలని చూస్తున్నారని.. ప్రతి పక్షాలు సీరయస్ గానే ఉన్నాయి. ఇదే విషయంపై ఎన్నికల కమిషన్ కూడా బానే ఫోకస్ చేసింది. ఏకగ్రీవాలు అయితే ఓకే కానీ.. బలవంతంగా చేస్తే మాత్రం ఊరుకునేది లేదు అంటున్నారు అధికారులు. ఇక జనసేన కామ్ గానే కనిపిస్తున్నా.. ఎల మీదికి వచ్చేసింది. బరిలో దిగుతున్నాం.. అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటోంది జనసేన. ముఖ్యంగా గ్రామ వాలంటీర్లపై కంప్లైంట్స్ చేస్తోంది జనసేన. ఏపీలో వైసీపీ ఎలా ఉన్నా.. వైసీపీ సపోర్టర్స్ గా కనిపించే గ్రామ వాలంటీర్లు మాత్రం బలంగా ఉన్నారు. అన్ని ఊర్లలోనూ వాలంటీర్లు ఉండడంతో.. వారితో ప్రతి ఒక్కరికీ అవసరాలు ఉంటాయి. అదే అదునుగా చూసుకుని.. వాలంటీర్లు ఏకగ్రీవాలపై బెదిరింపులు చేస్తున్నారనేది ప్రధాన ఆరోపణ. ప్రస్తుతానికి అయితే.. వాలంటీర్లకి ఎలాంటి పవర్స్ లేకుండా చేసింది ఎన్నికల కమిషన్. కానీ.. ఊళ్లల్లో మాత్రం వాళ్ల ప్రభావం బానే ఉంటుంది. అందుకే.. దీనిపై సీరియస్ గా ఫోకస్ చేయాలని.. ఎన్నికలు సజావుగా.. చట్టబద్ధంగా జరిగేలా చూడాలని.. జనసేనతో పాటు ప్రతి పక్షాలు అన్నీ డిమాండ్ చేస్తున్నాయి.

# కేంద్రం చేతుల్లో అధికారుల భవిష్యత్

**విజయవాడ, జనవరి 29 (ప్రజాపాలన) :** ఎస్ఈసీ రమేష్ కుమార్ అభిశంసనకు గురైన ఐఏఎస్ అధికారులు గోపాలకృష్ణ ద్వివేదీ, గిరిజాశంకర్‌లను ఆ ఉపద్రవం నుంచి తప్పించడానికి ప్రభుత్వం కిందా మీదా పడుతోంది. తాము ఎస్ఈసీ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ను తిరస్కరించామని మంత్రి పెద్దిరడ్డి లాంటి వాళ్లు చెప్పినా? ప్రభుత్వంలో కంగారు తగ్గలేదు. చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ కూడా.. ఆ ప్రొసీడింగ్స్‌ను ఎస్ఈసీకి తిరిగి పంపారన్న ప్రచారం జరిగింది. అయితే ఆ ఉత్తర్వులను ఎస్ఈసీ నిమ్మగడ్డ కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖలో.. సివిల్ సర్వీస్ అధికారుల వ్యవహారాలు చూసే డీవోపీటీకి కూడా పంపడంతో ప్రభుత్వం వెనక్కి పంపితే సరిపోదని.. అక్కడ సర్వీస్ రికార్డుల్లో నమోదు కాకుండా చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీం తో ఆలస్యం చేయకుండా? చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్.. డీవోపీ టీకి లేఖరాశారు. ఏపీ ఎస్ఈసీ తీసుకున్న చర్యలు తీవ్ర అభ్యంతర కరమని .. కేంద్ర పరిధిలోని అధి కారులపై ఎస్ఈసీకి చర్యలు తీసు కునే అధికారం లేదని లేఖలో ఆదిత్యనాథ్ దాస్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అభిశంసన ఉత్తర్వులు ఉంటాయని, కానీ పరిధిలో లేని న్యాయ, చట్ట విరుద్ధమైన ఉత్తర్వులను ఐఏఎస్ అధికారులపై ఏపీ ఎస్ఈసీ తీసుకున్నారని ఏపీ సీఎస్ లేఖలో వివరించారు. ఇలాం టి చర్యలు తీసుకోవటం న్యాయ విరుద్ధమన్నారు. అభిశంసన ఉత్తర్వులను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిందని, ఎస్ఈసీ పంపిన అభిశంసన ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవద్దని చివరిగా కోరారు. ఈ విషయంలో ఎస్ఈసీకి సూచనలు, మార్గదర్శనం చేయాలని డీవోపీటీని ఏపీ సీఎస్ కోరారు. దీనిపై డీవోపీటీ స్పందనపైనే ఆ ఇద్దరు ఐఏఎస్ అధికారుల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఒక వేళ వారి సర్వీస్ రికార్డుల్లో అది నమోదైతే.. వారికి ఇక ముందు ప్రమోషన్లు రావడం అంత తేలిక కాదని చెబుతున్నారు. అందుకే? వారిని కాపాడకపోతే.. ఇతర సివిల్ సర్వీస్ అధికారులు.. తమ మాట వినరని.. ఆందోళన చెందుతున్నారు.

# సౌత్‌లో ఏపీలోనే పెట్రోల్ టాప్



**విజయవాడ, జనవరి 29 (ప్రజాపాలన) :** జగన్ ప్రభుత్వం ఏడాదికోసారి పథకాల పేరుతో రూ. ఐదు వేలో.. పదివేలో కొన్ని లక్షల కుటుంబాలకు నగదు బదిలీ చేస్తోంది. కానీ వాటికి సంబంధించిన నిధుల కోసం? అన్ని వర్గాల ప్రజలను రోజువారీగా బాదేస్తోంది. అన్నింటితో పాటు.. పెట్రోల్, డీజీల్‌పైనా ఈ బాదుడు ఉంది. కాకపోతే.. వినియోగం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎక్కువ వసూలవుతుందనుకుంటున్నారేమో కానీ? అత్యధిక పన్నులు వసూలు చేసి.. పిండేసుకుంటోంది. రోజువారీగా పెరుగుతున్న ధరలకు తోడు ఈ పన్నులు కూడా పెరగడంతో ప్రజల జేబుకు చిల్లు పడుతోంది. ఏపీ సర్కారు పెట్రోల్‌పై 31 శాతం, డీజిల్‌పై 22.5 శాతం వ్యాట్ విధిస్తున్నారు. పెట్రో ధరలు పెంచే కొద్దీ.. ఈ వ్యాట్ కూడా పెరుగుతుంది. జగన్ సర్కారు వ్యాట్‌తోపాటు పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.4 చొప్పున అదనపు వ్యాట్‌ను వసూలు చేస్తోంది. రోడ్లు బాగోలేవని ప్రజలు మొత్తుకుంటూంటే.. సరే అని రోడ్ డెవలప్‌మెంట్ సెస్ కూడా వడ్డించింది. దీంతో దక్షిణాదిలోనే అత్యధిక ధర ఏపీలో ఉంటుంది. పొరుగున ఉన్న తెలంగాణతో పోలిస్తే ఏపీలో పెట్రోల్ ధర దాదాపుగా నాలుగు రూపాయలు ఎక్కువ. తమిళనాడు, కర్ణాటకతో పోలిస్తే.. దాదాపుగా నాలుగున్నర ఎక్కువ. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర 93 రూపాయలకు చేరుకుంది. తెలంగాణలో ఇది 88-89 రూపాయల మధ్య ఉంది. ట్యాక్సులు, సెస్సుల రూపంలో ఒక్క లీటర్ పెట్రోల్‌పై రూ.33.50 పైసలు, లీటర్ డీజిల్‌పై రూ.24 వసూలు చేస్తోంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులకు గిరాకీ పెరిగింది. ఏపీలో పెట్రోల్, డీజిల్ కొట్టించుకుంటే ఎంత ఎక్కువ అవుతుందో ఫ్లెక్సీలు కూడా ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత మంది అటు వైపు వెళ్లి పెట్రోల్ కొట్టించుకొస్తున్నారు. ఏపీ మీదుగా వెళ్లేవాళ్లు? ట్యాంక్ ఫుల్ చేయించుకుని వచ్చి ఏపీ దాటుతున్నారు. కొసమెరుపేమిటంటే? ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో పెట్రోల్ ధరల గురించి చాలా ఆవేశంగా మాట్లాడారు. ప్రజల్ని బాదేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తర్వాతా వివిధ సభల్లోనూ రాగాలు తీస్తూ బాదుడే.. బాదుడు అంటూ విమర్శలు గుప్పించారు. కానీ ఇప్పుడు నిజంగానే? ఆయన పన్నులు వడ్డిస్తూ.. అత్యధిక ధర ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా మార్చారు. త్వరలో వంద దాటే అవకాశం ఉండటంతో.. అధికార పార్టీ మీడియా ఇప్పుడే ప్రజల్ని మానసికంగా ప్రిపేర్ చేస్తోంది. ఇతర రాష్ట్రాల్లో వంద దాటిపోయిందని ప్రచారం చేస్తోంది. పవర్ పేరుతో అమ్మే బ్రాండ్ల పెట్రోల్ రాజస్థాన్‌లో వంద దాటింది. ఏపీలో బ్రాండ్లు కాకుండానే వంద దాటే అవకాశం కనిపిస్తోంది.

# సర్వేలు సరే... వాస్తవం ఏంటీ

**చెన్నై, జనవరి 29 (ప్రజాపాలన):** తమిళనాడు ఎన్నికలు మరో మూడు నెలల్లో జరగనున్నాయి. అయితే వస్తున్న సర్వేలన్నీ విపక్ష డీఎంకేకు అనుకూలంగా ఉన్నాయి. ఈసారి డీఎంకే ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని తేల్చి చెబుతున్నాయి. తాజాగా ఏబీపీ న్యూస్, సీ ఓటర్ సర్వే సయితం డీఎంకేకే అధికారం దక్కనుందని వెల్లడించింది. గతంలో జరిగిన అన్ని సర్వేలూ డీఎంకేకు అనుకూలంగా చెప్పాయి. గత పార్లమెంటు ఎన్నికల్లోనూ డీఎంకేదే పై చేయి అయింది. ఎటు చూసుకున్నా ప్రస్తుతానికి డీఎంకేకే అధికారానికి దగ్గరగా ఉందన్నది వాస్తవం. రజనీకాంత్ రాజకీయ పార్టీ పెట్టి ఉంటే డీఎంకే దారుణంగా దెబ్బతిని ఉండేది. తటస్థ ఓటర్లు, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నీ రజనీ కాంత్ లాక్కుని వెళ్లేవారు. కానీ రజనీకాంత్ పార్టీ పెట్టకపోవడంతో డీఎంకేకు అనుకూలంగా మారనుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికలలో డీఎంకే కూటమి 39.4 శాతం ఓట్లను సాధించింది. 98 అసెంబ్లీ స్థానాలను దక్కించుకుంది. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలుండగా మ్యాజిక్ ఫిగర్ 117. అయితే సీ ఓటర్ సర్వే ప్రకారం ఈసారి డీఎంకే కూటమికి 41.1 శాతం ఓట్లు సాధిస్తుందని, 162 సీట్లు గెలచుకుంటుందని తెలిపింది. కానీ ఆశ్చర్యమైన విషయం ఏంటంటే కమల్ హాసన్‌కు చెందిన మక్కల్ నీది మయ్యమ్ పార్టీకి ఈ ఎన్నికల్లో పెద్దగా ఆదరణ లభించదని సర్వేలో తేలింది. కేవలం నాలుగు స్థానాలను గెలుచుకునే అవకాశాలున్నాయని పేర్కొంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న అన్నాడీఎంకే కేవలం 98 స్థానాలకు పరిమితమవుతుందని పేర్కొంది. కానీ ఈ సర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో మాత్రం కన్పించడం లేదు. నిజానికి కమల్ హాసన్ పార్టీ బాగా ప్రభావం చూపే అవకాశాలున్నాయంటున్నారు. అలాగే శశికళకు చెందిన అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చే అవకాశాలున్నాయని లెక్కలు వేస్తున్నారు. మరో వైపు ఆళగిరి కూడా డీఎంకేకు ఇబ్బందిగా మారనున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో సర్వే ఫలితాలు వాస్తవ ఫలితాలు అయ్యే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఈ సర్వేలు డీఎంకే కు ఊపిరి పోస్తున్నాయనే చెప్పాలి.

# బెంగాల్‌లో సీఎం తకరారు

**కోల్ కత్తా, జనవరి 29 (ప్రజాపాలన) :** ఇక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ తన పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించే ఆనవాయితీ లేదు. ఒక్క బీహార్ లోనే నితీష్ కుమార్ ను అక్కడి పరిస్థితులను బట్టి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని పార్టీ నేతల నుంచి డిమాండ్ విన్పిస్తుంది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికలకు వెళ్లాలన్నది బీజేపీ వ్యూహంగా ఉంది. అయితే పార్టీ నేతలు మాత్రం ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని కోరుతున్నారు. నిజానికి అక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థి కోసం బీజేపీ కేంద్ర నాయకత్వం అన్వేషణ ప్రారంభించింది. ఆర్ఎస్ఎస్, విహెచ్.పి సలహాలను కూడా ఇందుకు స్వీకరిస్తుంది. ఇప్పటికే ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌లు కొన్ని పేర్లను సూచించినట్లు తెలుస్తోంది. ఇందులో మఠాధిపతులతో పాటు కొందరు పార్టీకి తొలి నుంచి కష్టపడుతున్న వారు కూడా ఉన్నారని సమాచారం. అయితే ఎన్నికలు జరిగి గెలిచే స్థానాలు దక్కిన తర్వాతే బీజేపీ కేంద్ర నాయకత్వం కూర్చుని ముఖ్యమంత్రి ఎవరో ప్రకటిస్తుందని చెబుతున్నారు. అయితే ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరుతుండటంతో పార్టీలో తొలినుంచి ఉన్నవారికి అభద్రత ఏర్పడింది. తమను కాదని పదవులు వారు ఎగరేసుకుపోతారేమోనన్న భయం పట్టుకుంది. తృణమూల్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికి, స్థానిక బీజేపీ నేతలకు మధ్య సమన్వయం లేదు. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి పై పార్టీలో జోరుగా చర్చ జరుగుతుంది. దీనికి తోడు బీజేపీ యువమోర్చా జాతీయ అధ్యక్షుడు సౌమిత్రా ఖాన్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. బెంగాల్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ ఘోష్ ముఖ్యమంత్రి అభ్యర్థి అంటూ ఆయన ప్రకటించడాన్ని తృణమూల్ కాంగ్రెస్ నేతలు తప్పుపడుతున్నారు. ఆయన మమత బెనర్జీకి సరిపడ నేత కాదని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. ఎన్నికల తర్వాతనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని మరికొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర నాయకత్వం జోక్యం చేసుకోవడం అనివార్యంగా మారింది. నిజమే బీజేపీకీ ఇక్కడ సరైన ముఖ్యమంత్రి అభ్యర్థి లేడన్న విషయం ఆ పార్టీ నేతలే తమ కామెంట్స్ ద్వారా అంగీకరిస్తున్నారు. మరి కేంద్ర నాయకత్వం ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాల్సి ఉంది.

# మూడు నెలలు.. ఎన్నికలే...



**విజయవాడ, జనవరి 29 (ప్రజాపాలన) :** దటీజ్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అని ఇప్పటికే అనిపించుకున్న ఎన్నికల సంఘం ప్రధానాధికారి ఇపుడు చాలా దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల పర్వం నడుస్తోంది. నాలుగు విడతలుగా పంచాయతీ ఎన్నికలు జరిపించిన వెంటనే మునిసిపల్ సమరానికి కూడా నిమ్మగడ్డ తెరతీస్తారని అంటున్నారు. ఈ విధంగా వరస షెడ్యూల్ తో మొత్తం ఎన్నికల తతంగాన్ని తాను రిటైర్ అయ్యేలోగానే పూర్తి చేయాలన్నది ఆయన పట్టుదలగా కనిపిస్తోంది అంటున్నారు. ఏపీలో ఇపుడు ఎన్నికల కోడ్ అమలులో ఉంది. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడంతోనే మొత్తం వ్యవస్థలు అన్నీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆధీనంలోకి వెళ్ళిపోయాయి. దైనందిన పాలన తప్ప ప్రభుత్వం చేయడానికి ఏమీ లేదు. ఇదిలా ఉంటే నిమ్మగడ్డ రమేష్ కుమార్ చాలా ముందు చూపుతోనే ఉన్నారని అంటున్నారు. వచ్చే రెండు నెలలు తానే మొత్తంగా అయి ఏపీలో కథను నడిపించాలనుకుంటున్నారు. అంటే వరస ఎన్నికలు అన్న మాట. ముందు పంచాయతీతో మొదలుపెట్టి కార్పోరేషన్ల దాకా ఎన్నికలను మొత్తం నిర్వహించి ఏపీలో లోకల్ బాడీస్ కి ఎక్కడా ఎన్నికలు జరగలేదు అన్న మాట లేకుండా చేయాలనుకుంటు న్నారుట. పంచాయతీ ఎన్నికలను రీ షెడ్యూల్ చేశారు. అవి ఫిబ్రవరి 9 నుంచి మొదలుపెట్టి 13, 17, 21 వరకూ సాగుతాయి. ఆ మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 22న మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా చేయాల్సిన కసరత్తు మీదనే నిమ్మగడ్డ రమేష్ కుమార్ చూపు ఉందని అంటున్నారు. ఓ వైపు పంచాయతీ ఎన్నికలను చూస్తూనే మిగిలిన ఎన్నికలకు సంబంధిచిన షెడ్యూల్ ఖరారులో నిమ్మగడ్డ బిజీగా ఉన్నారని చెబుతున్నారు. ఏపీలో 75 మునిసిపాలిటీలు ఉన్నాయి, అలాగే 16 కార్పోరేషన్లు ఉన్నాయి. ఇక 31 నగర పంచాయతీలు ఉన్నాయి. వీటన్నిటికీ మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించడానికి భారీ యాక్షన్ ప్లాన్ ఎన్నికల సంఘం రెడీ చేస్తోంది అని చెబుతున్నారు. ఇక మార్చి నెల మొదలవుతూనే ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించడానికి కూడా ఎన్నికల సంఘం ప్రణాళికలను తయారు చేస్తోంది అన్న మాట వినిపిస్తోంది. ఇవన్నీ కూడా మార్చి రెండవ వారానికల్లా పూర్తి చేయాలని టైమ్ బౌండ్ ప్రోగ్రాం ని నిమ్మగడ్డ రమేష్ కుమార్ పెట్టుకున్నారు అని అంటున్నారు. ఇలా ఏపీలో అన్ని ఎన్నికలు నిర్వహించి ఆ మీదట పూర్తి సంతృప్తితో తాను రిటైర్ కావాలన్నది నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆలోచనగా చెబుతున్నారు. మొత్తానికి చంద్రబాబు హయాంలో నియమితులైన నిమ్మగడ్డ జగన్ ఏలుబడిలో చురుకు పుట్టి చివరి దశలో ఇలా దూకుడు చేయడం ద్వారా తానేంటో నిరూపించుకోవాలనుకుంటున్నారు

# పోలవరం... పరుగులు



**ఏలూరు, జనవరి 29, (ప్రజాపాలన) :** పోలవరం ప్రాజెక్టు ఫలాలను 2022 ఖరీఫ్‌లో రైతులకు అందించే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. హెడ్ వర్క్స్ (జలాశయం), కుడి, ఎడమ కాలువలను 2021 డిసెంబర్ నాటికి పూర్తి చేసే దిశగా పనులను వేగవంతం చేసింది. కుడి, ఎడమ కాలువల కింద 7.20 లక్షల ఎకరాలకు నీళ్లందించేలా బ్రాంచ్ కాలువలు, పిల్ల కాలువలు (డిస్ట్రిబ్యూటరీల)ను ఆలోగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టింది. డిస్ట్రిబ్యూటరీల పనులకు సంబంధించి ఇప్పటికే సర్వేను పూర్తి చేశారు. బ్రాంచ్ కాలువలు, పిల్ల కాలువల అలైన్‌మెంట్ మేరకు ఎక్కడెక్కడ ఎంత భూమి సేకరించాలో తేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీనిపై స్పష్టత వచ్చాక భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. భూసేకరణకు సమాంతరంగా డిస్ట్రిబ్యూటరీల పనులకు టెండర్లు నిర్వహించి, వాటిని కాంట్రాక్టర్లకు అప్పగించడానికి కసరత్తు చేస్తున్నారు. పోలవరం బహుళార్థక సాధక ప్రాజెక్టును ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 2021 డిసెంబర్ కల్లా ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) మేరకు హెడ్ వర్క్స్, కుడి, ఎడమ కాలువలు, పునరావాసం కల్పన పనులను వేగవంతం చేసింది. 2021 మే నాటికి స్పిల్ వే, ఎగువ దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేసి.. వాటికి సమాంతరంగా ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులు చేపట్టాలని అధికారులకు నిర్దేశించింది. 2021 జూన్‌లో గోదావరి వరదను స్పిల్ వే మీదుగా మళ్లించి, ఈసీఆర్ఎఫ్ పనులను వరద సమయంలోనూ కొనసాగించడం ద్వారా వచ్చే డిసెంబర్ నాటికి జలాశయం పనులను పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఆలోగా జలాశయాన్ని కుడి, ఎడమ కాలువలను అనుసంధానం చేసే కనెక్టివిటీలు (అనుసంధానాలు), ప్రధాన కాలువల పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టింది. పోలవరం కుడి కాలువ ద్వారా పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో 3.20 లక్షల ఎకరాలకు నీళ్లందించాల్సి ఉంది. అలాగే కృష్ణా డెల్టాలోని 13.09 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలి. ఎడమ కాలువ కింద తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లందించాలి. ఆయకట్టుకు నీళ్లందించాలంటే ప్రధాన కాలువ నుంచి బ్రాంచ్ కాలువలు, పిల్ల కాలువలు తవ్వాలి. కానీ.. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీలపై ఏమాత్రం దృష్టి పెట్టలేదు. కనీసం సర్వే పనులు కూడా చేపట్టలేదు. దీంతో ప్రాజెక్టు పనులకు సమాంతరంగా డిస్ట్రిబ్యూటరీల పనులు చేపట్టాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించడంతో అధికారులు ఈ మేరకు సర్వే పనులు పూర్తి చేశారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందిస్తున్నారు.

# విశాఖలో పీక్స్‌కు వర్గపోరు

**విశాఖపట్టణం, జనవరి 29 (ప్రజాపాలన) :** ఆరేళ్ళుగా విశాఖ జిల్లా సహా ఉత్తరాంధ్రా రాజకీయాల్లో పెద్ద తలకాయగా ఎంపీ విజయసాయిరెడ్డి ఉన్నారు. ఆయన జగన్ కనుసన్నలలో పార్టీ పనులను చక్క బెడుతున్నారు. మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎవరు ఉన్నా కూడా విజయసాయిరెడ్డిదే ఈ మూడు జిల్లాల్లో అగ్ర తాంబూలం. అటువంటి విజయసాయిరెడ్డికి ఇపుడు అసలైన పరీక్ష వచ్చి పడింది. టీడీపీకి కంచుకోటలుగా ఉన్న ఉత్తరాంధ్ర జిల్లాలను 2019 ఎన్నికల్లో వైసీపీ వైపు తిప్పిన విజయసాయిరెడ్డి రాజకీయ చాతుర్యానికి మరోమారు గట్టి పోటీ ఎదురవుతోంది. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక ఎత్తు. కానీ ఉత్తరాంధ్ర జిల్లాలు మాత్రం మరో ఎత్తుగా జగన్ చూస్తారు అని అందరికీ తెలిసిందే.

రేపటి రోజున పాలనా రాజధానిగా విశాఖను నిలిపి అక్కడ నుంచే రాజ్యం చేయాలనుకుంటున్న జగన్ కి ఉత్తరాంధ్ర జిల్లాలు అతి ముఖ్యం. అందుకే తన కుడి భుజం లాంటి విజయసాయిరెడ్డిని అక్కడ ఉంచారు. ఒక విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలలో పోటీ అంటే జగన్ తో నేరుగానే ఢీ కొట్టడం అన్నది విపక్షాలకు కూడా తెలుసు. అటువంటి చోట జగన్ కి మారుగా విజయసాయిరెడ్డి చేయాల్సింది చాలానే ఉంది అంటున్నారు. ఇక ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీలో వర్గ పోరు పీక్స్ లో ఉంది. విజయసాయిరెడ్డి పెత్తనం మీద ఆ మధ్యన బాహాటంగానే ఇద్దరు ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించిన ఘటనలూ ఉన్నాయి.

ఇక విజయసాయిరెడ్డి పొడ గిట్టని ఒక సీనియర్ మంత్రి ఉత్తరాంధ్రాలో ఉంటే. మరో సీనియర్ నేత, మాజీ మంత్రి ఆయన్ని అసలు పట్టించుకోరు అంటారు. ఇంకో వైపు మంత్రులుగా ఉన్న వారు కూడా ఏదో ఒక సందర్భంలో విజయసాయిరెడ్డి ఆధిపత్యం ముందు తగ్గిన వారే. ఇపుడు వారందరినీ ముందు పెట్టుకుని విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రాలో ఫ్యాన్ రెక్కలను గిర్రున తిప్పాలి. కానీ వైసీపీలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్న పరిస్థితుల్లో 2019 నాటి మ్యాజిక్ ని విజయసాయిరెడ్డి రిపీట్ చేయగలరా అన్నదే పెద్ద డౌట్ గా ఉందిట. ఇక్కడో సున్నితమైన అంశం కూడా ఉంది. అటు జగన్ విజయసాయిరెడ్డి నే టార్గెట్ చేస్తున్నారు.

ఉత్తరాంధ్రలో ఎన్నికల ఫలితాలు సానుకూలంగా ఉండాల్సిందే అని డైరెక్ట్ గా అదేశిస్తారు. ఇటు పార్టీ జనం చూపు కూడా ఆయన మీదనే ఉంది. ఈ కీలకమైన సమయంలో పార్టీ నాయకులు కానీ పెద్ద నేతలు కానీ విజయసాయిరెడ్డి కి హ్యాండ్ ఇస్తే మాత్రం జగన్ కి నేరుగా దొరికేసేది ఆయనేనని అంటున్నారు. మరి 2019 ఎన్నికలలో ఉత్తరాంధ్రలో వైసీపీ గెలుపు ఘనతను తన మీద వేసుకున్న విజయసాయిరెడ్డికి ఓటమి బాధను కూడా రుచి చూపించాలని సొంత పార్టీ వారే డిసైడ్ అయితే మాత్రం మూడు జిల్లాల్లో రిజల్ట్స్ వేరేగా ఉంటాయని కూడా అంటున్నారు. మరి విజయసాయిరెడ్డి రాజకీయ చాణక్యంతో విముఖులను కూడా సుముఖులుగా చేసుకుని పార్టీ రథాన్ని విజయపథాన నడిపించాల్సి ఉంది. అది జరిగేనా అన్నదే ఇపుడు చర్చ.

# పవన్ పెద్ద చాన్స్.. వాడుకుంటారా?



**విజయవాడ, జనవరి 29, (ప్రజాపాలన) :** ఎంతైనా ఇద్దరికీ రక్త సంబంధం. పైగా తమ్ముడికి ఎపుడూ అన్న అండ ఉంటూనే ఉంటుంది. ఇదంతా కామన్ అని అనుకున్నా ఎక్కడో సందేహాలు మాత్రం అలాగే ఉన్నాయి. వాటిని పటాపంచలు చేస్తూ జనసేనలో నంబర్ టూ గా ఉన్న నాదెండ్ల మనోహర్ తాజాగా సంచలన వ్యాఖ్యలే చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీకి మెగాస్టార్ చిరంజీవి అండ దండలు పుష్కలంగా ఉన్నాయని ఆయన భారీ ప్రకటన చేశారు. జనసేన నుంచి ఎపుడూ ఇంత క్లారిటీగా చిరంజీవి విషయంలో స్టేట్‌మెంట్ రాలేదు. దాంతో పంచాయతీ ఎన్నికల వేళ ఇది పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. చిరంజీవి రాజకీయం అంతా మూడు నాళ్ళ ముచ్చటగా ముగిసింది. చిరంజీవి తనకు రాజకీయాలు అసలు పడవు అని అనేక సార్లు మీడియా ఎదుట చెప్పుకున్నారు. ఇక ఈ మధ్యన తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ పార్టీ పెడతాను అంటే వద్దు అని వారించిన వారిలో చిరంజీవి కూడా ఉన్నారు. మరి అటువంటి చిరంజీవి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారు అంటే మాత్రం అది అంత నమ్మబుద్ధి కాని విషయమే. కానీ నాదెండ్ల మనోహర్ మాటలను అంత తేలిగ్గా కొట్టి పారేయడానికి లేదు. దాంతోనే ఏపీ రాజకీయాల్లో ఏం జరుగుతుంది అన్న చర్చ అయితే వస్తోంది. ఇక పవన్ రాజకీయ జీవితం సక్సెస్ కావాలని కోరుకునే వారిలో చిరంజీవి ప్రథముడు. అందువల్ల ఆయన మద్దతు ఎపుడూ తమ్ముడికే ఉంటుంది. తన ఇంట్లోనే ఒక పార్టీ ఉండగా వేరే పార్టీల వైపు మెగాస్టార్ కన్నెత్తి చూడడం కూడా జరగదు. అయితే చిరంజీవి మళ్ళీ జనంలోకి వచ్చి ప్రచారం చేస్తారనేది మాత్రం అవాస్తవమే. అది జరగని విషయం కూడా. తాను మళ్ళీ సినీ హీరోగానే పుట్టాలని కోరుకుంటున్నట్లుగా చెప్పిన చిరంజీవి తమ్ముడి పార్టీ అయినా జనంలోకి వెళ్ళి ప్రచారం చేయరు అని అంటున్నారు. అయితే చిరంజీవి తెర వెనక నుంచి మద్దతు ఇస్తారని చెబుతున్నారు. ఆ మద్దతు కూడా చాలా విలువైనదే అని అంటున్నారు. తిరుపతి ఉప ఎన్నికలో ఆయన సహకారం ఉంటుందంటున్నారు. జనసేన మళ్లీ అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. నిజానికి 2019 ఎన్నికలలో ఘోర పరాజయమే కాదు, పోటీ చేసిన రెండు చోట్లా ఓడిన తరువాత మరొకరు అయితే ఈపాటికి పార్టీని ఏనాడో మూసేసేవారు. అయితే ఏపీలో ఉన్న రాజకీయ సామాజిక సమీకరణలు, వేగంగా మారుతున్న పరిణామాలు పవన్ని ఎప్పటికపుడు లైమ్ లైట్ లో ఉంచాయి. ఇక బీజేపీ వంటి జాతీయ పార్టీతో జట్టు కట్టి పార్టీని ముందుకు తీసుకువెళ్తున్న పవన్ కి స్థానిక ఎన్నికల రూపంలో ఒక పెద్ద చాన్స్ వచ్చింది. ఇక్కడ కనుక కొద్దో గొప్పో పార్టీ తన ప్రభావం చూపిస్తే అది 2024 నాటికి ఆశలను సజావుగా ఉంచుతుంది. ఇక ఈ సమయంలో పవన్ బలం ఒక్కటే సరిపోదు అని భావించే నాదెండ్ల మనోహర్ వ్యూహాత్మకంగానే చిరంజీవి ప్రస్థావనను తెచ్చారని అంటున్నారు. పవన్ వెనక మెగాస్టార్ ఉన్నారు అంటే ఒక్క ఓటు కూడా చీలకుండా ఫ్యాన్స్ అంతా ఒకే వైపు కొమ్ము కాస్తారు. అందుకే చిరంజీవిని రాజకీయ తెర మీదకు తెచ్చారని వినిపిస్తోంది. మరి చూడాలి ఎంత మేరకు అన్నదమ్ముల ఉమ్మడి బలం జనసేనను ముందుకు ఎలా పిస్తుందో.

# ఆ ముగ్గరే.. నడిపిస్తున్నారా...



**విజయవాడ, జనవరి 29, (ప్రజాపాలన) :** జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కమ్మ సామాజికవర్గాన్ని అన్ని రకాలుగా ఇబ్బంది పెడుతున్నారంటున్నారు. జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే ఇది నిజమేననిపించక మానదు. ఒక వర్గం మీడియా కూడా పదే పదే ఒక సామాజికవర్గంపై జగన్ కక్ష కట్టారన్న ప్రచారం చేస్తుంది. అమరావతి రాజధాని అంశం నుంచి ఈ ప్రచారం ప్రారంభమయింది. విశాఖలో గీతం యూనివర్సిటీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, వెలగపూడి రామకృష్ణ భూములను కూడా తిరిగి ప్రభుత్వం తమ అధీనంలోకి తెచ్చుకోవడంతో ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది. అయితే వైసీపీలోని కమ్మ సామాజకవర్గానికి చెందిన ఈ ముగ్గురు నేతలు మాత్రం టీడీపీకి మింగుడపడటం లేదు. వైసీపీ నుంచి గత ఎన్నికల్లో అనేక మంది కమ్మ సామాజికవర్గం నేతలు గెలిచారు. కొందరు టీడీపీ లో గెలిచి వైసీపీకి మద్దతుదారుగా నిలిచారు. ఈ ముగ్గురు నేతలతో టీడీపీని వైసీపీ ఒక ఆటాడుకుందన్న టాక్ నడుస్తుంది. మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, వసంత కృష్ణ ప్రసాద్ లు దూకుడుగా వ్యవహరిస్తుండటం టీడీపీకి మింగుడపడటం లేదు. మంత్రి కొడాలి నాని తొలి నుంచి దూకుడుగానే ఉంటారు. ఇప్పుడు అధికారంలోకి రావడంతో ఆయన చంద్రబాబుపై ఒంటికాలిమీద లేస్తున్నారు. ఉపయోగించే భాష కూడా రాయలేని విధంగా ఉంటుంది. అయితే తమ చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ చేసేందుకు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. కొడాలి నాని నోట్లో నోరు పెట్టడం వేస్ట్ అన్న భావనలో అనేకమంది నేతలు మౌనంగా ఉంటున్నారు. కానీ దేవినేని ఉమ లాంటి నేతలు ఒకరిద్దరు స్పందిస్తున్నారు. టీడీపీ నుంచి ఎవరైనా ప్రభుత్వం, జగన్ పై విమర్శలు చేస్తే వెంటనే టీడీపీ గుర్తు మీద గెలిచిన వల్లభనేని వంశీ రంగంలోకి దిగిపోతారు. చంద్రబాబు చరిత్రను చదవి విన్పిస్తారు. ఇక వసంత కృష్ణ ప్రసాద్ సయితం కూడా చంద్రబాబు, లోకేష్ లపై విరుచుకుపడేందుకు ముందుకు వస్తారు. అబ్బయ్య చౌదరి, నంబూరు శంకరరావు, జీవీ ఆంజనేయులు వంటి కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలున్నా ఈ ముగ్గురు మాత్రం ముందుంటున్నారు. మొత్తం మీద వైసీపీలో ఈ ముగ్గురు టీడీపీకి మింగుడు పడటం లేదు.

# ప్రతిపక్షాలు ఏంటి... వాటి లెక్కేంటీ

**గుంటూరు, జనవరి 29, (ప్రజాపాలన) :** జగన్ అన్న మూడు అక్షరాలు ఇపుడు విపక్షాలకు తెగ కలవరం పుట్టిస్తున్నాయి. ఏమీ పాలనానుభవం లేని జగన్ ని ఒక్క ఆంధ్రా రాజకీయ నేతలు తప్ప దేశంలోని నాయకులు అంతా ఏదో ఒక సమయంలో మెచ్చుకుంటున్నారు. వారిలో పాటుగా వివిధ రంగాల ప్రముఖులు కూడా జత కావడంతో కక్కలేక మింగలేక అన్నట్లుగా విపక్షాలు ఉన్నాయి. మంత్రిగా కూడా పనిచేయని జగన్ కి ఏమి తెలుసు పాలన అని చులకన చేసిన వాళ్ళంతా ఇపుడు కిం కర్తవ్యం అని ఆలోచనలో పడుతున్నారంటేనే ఇరవై నెలల పాలనలో జగన్ఎంత రాటుదేలారో చెప్పకనే చెబుతున్నట్లుగా ఉంది. జగన్ పాలనాపరంగా కొన్ని తప్పటడుగులు వేస్తే వేయవచ్చు కానీ జనం కోణం నుంచి చూస్తే మాత్రం ఆయన కరెక్ట్ లైన్ లోనే వెళ్తున్నారు. తన హామీలను తీర్చడం ద్వారా రేపటి ఎన్నికలకు కావాల్సిన సరకూ సరంజామాను జాగ్రత్తగా సమకూర్చుకుంటున్నారు. అక్కడే విపక్షానికి మంటగా ఉంది. వారు అనుకున్నది ఒకటి జరుగుతుందన్నది వేరొకటి అన్నట్లుగా సీన్ ఉంది మరి. జగన్ నానాటికి ఓట్ల పరంగా పెరిగిపోతూ దానికి అనుగుణంగా జనాలను మచ్చిక చేసుకుంటూ దూసుకుపోతూంటే తామెప్పుడు కుర్చీ ఎక్కేది అన్న చింత మాత్రం ప్రతిపక్ష జనాల్లో కలుగుతోంది అంటే ఆశ్చర్యం లేదుగా. రాష్ట్రంలో గెరిల్లా పోరాటానికి విపక్షం తెరతీసింది అని ఈ మధ్య జగన్ తరచూ మాట్లాడుతున్నారు. దాని అర్ధం డైరెక్ట్ గా ఫైట్ చేయలేక ఇలా వస్తున్నారనే. దాని మీద టీడీపీ అనుకూల మీడియా కూడా తనదైనశైలిలో వ్యాఖ్యానం చేసింది. జగన్ చేతిలో 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. జగన్ రాజకీయంగా బలంగా కనిపిస్తున్నారు. వ్యవస్థలు అన్నీ కూడా తన గుప్పిట పట్టారు. అటువంటి జగన్ ని విపక్షం డైరెక్ట్ గా ఎలా ఎదుర్కోగలదని, ఒకవేళ ఎదుర్కొన్నా కూడా ఆ పోరు ఎలా విజయవంతం అవుతుందని కూడా కొత్త సందేహాలను చర్చకు పెట్టారు. అంటే ఎదురుగా మాట్లాడే స్వేచ్ఛ స్వాతంత్రం ప్రతిపక్షానికి జగన్ ఏపీలో లేకుండా చేస్తున్నాడు కాబట్టే గెరిల్లా పోరాటమే విపక్షానికి శరణ్యం అన్నట్లుగా అనుకూల మీడియా అంటోంది.

రాజకీయాలు ఎప్పటికపుడు మారుతాయి కానీ మరీ ఇంతలా జడలు విప్పుకుని ఎందాకైనా అన్న తీరున సాగడం మాత్రం ఏపీ లాంటి రాష్ట్రానికి వింత అనుభవమే. ఇందుకోసం గడ్డి పోచ ఆసరా దొరికినా బలమైన తాడుగా భావించి విపక్షాలు చేస్తున్న యుద్ధం మాత్రం ఆసక్తిగా కనిపిస్తోంది. ఇందులో జనాలను ఎంతవరకూ ప్రభావితం చేస్తారో తెలియదు కానీ జగన్ మీద డైరెక్ట్ గా యుద్ధం చేయలేమని అంతా కలసి ఒక తీర్మానానికి వచ్చేశారా అన్న డౌట్ మాత్రం కలుగుతోంది. నోరున్న ప్రజలు కోట్లలో ఉన్నారు. వారి దైనందిన సమస్యలు కోటానుకోట్లుగా ఉన్నాయి. మరి వాటి మీద పోరాటం చేయడం మానేసి నోరు లేని దేవుడు ని పట్టుకుని అదే పెద్ద సమస్యగా చేసుకుని ఏపీలో సాగిస్తున్న రాజకీయ రచ్చకు ఫలితం దక్కుతుందా అన్నదే ఆసక్తికరం. ఒకవేళ ఏ మాత్రమైనా ఆశ కలిగించేలా ఫలితం ఉంటే మాత్రం ఏపీ రాజకీయాలు పూర్తిగా స్వభావాన్ని మార్చుకుంటాయని చెప్పకతప్పదు.

## సర్కారు వారి పాట'తో మళ్ళీ సంక్రాంతి బరిలో దిగుతున్న మహేష్..!


సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న తాజా చిత్రం "సర్కారు వారి పాట". పరశురామ్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ - జీఎమ్బీ ఎంటర్టైన్మెంట్స్ - 14 రీల్స్ ప్లస్ బ్యానర్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఇందులో మహేష్ కి జోడీగా కీర్తి సురేష్ నటించనుంది. ఇప్పటికే విడుదలైన ప్రీ లుక్ పోస్టర్ తో ఈ సినిమాపై ఆసక్తిని కలిగించారు. ఇటీవలే దుబాయ్ లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. టాలీవుడ్ లో వరుస పెట్టి రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేస్తున్న నేపథ్యంలో మహేష్ బాబు కూడా తన 27వ చిత్రం విడుదల అనౌన్స్ మెంట్ ఇచ్చాడు. 'సర్కారు వారి పాట' చిత్రాన్ని 2022 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మహేష్ బాబు ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన పోస్టర్ ని విడుదల చేసారు. ఇందులో మహేష్ చేతిలో తాళాలు పట్టుకుని నిలబడి ఉన్నాడు. ఇకపోతే మహేష్ గత చిత్రం 'సరిలేరు నీకెవ్వరు' కూడా సంక్రాంతి బరిలో దిగి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి




సంక్రాంతికి సందడి చేయనున్నాడు. కాగా ఈ చిత్రం బ్యాంక్ స్కాములు - ఆర్థిక నేరగాళ్ల కథతో టార్గెట్ ఉంటుందని తెలుస్తోంది. థమన్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి మధే సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నాడు. ఏ ఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా.. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా వర్క్ చేయనున్నారు.

# సలార్ యాక్షన్ సాగా మొదలైంది.. ప్రభాస్ ఆ రేంజిలో కనిపిస్తాడా?


బాహుబలి సినిమాతో పాన్-ఇండియా స్టార్గా మారిపోయాడు డార్లింగ్ ప్రభాస్. ఆ తర్వాత సాహో చేసినా ఆ మూవీ ప్రభాస్ స్టార్డమ్ను మరోస్థాయికి చేర్చలేకపోయింది. అయితే ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఉన్న సినిమాల లైన్ అప్ చూస్తే మాత్రం అతని క్రేజ్ మరో స్టేజికి తీసుకెళ్తాయని అనిపిస్తుంది. అందులో ముఖ్యంగా సలార్ పై ప్రేక్షకుల ఎక్సపెక్టషన్స్ ఆకాశాన్ని తాకుతున్నాయి. సలార్ తో పాటు ప్రభాస్.. నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో సైంటిఫిక్ థ్రిల్లర్ బాలీవుడ్ డైరెక్టర్ ఓంరౌత్ కాంబోలో ఆదిపురుష్ సినిమాలు లైన్లో పెట్టాడు. అలాగే ఇటీవల రాధా కృష్ణ కుమార్ దర్శకత్వంలో రాధేశ్యామ్ సినిమాను కంప్లీట్ చేసాడు. ప్రస్తుతం ప్రభాస్ కేజీఎఫ్ డైరెక్టర్ తో సలార్ షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఇటీవలే సలార్ షూట్ కూడా ప్రారంభమైంది. అయితే హీరోలను ప్రశాంత్ నీల్ ఎలా ఎలివేట్ చేస్తాడో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే మొదటి యాక్షన్ సన్నివేశాలతోనే సలార్ షూటింగ్ ప్రారంభించారు మేకర్స్. ఇదివరకే సలార్ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా.. 'ఏన్ యాక్షన్ సాగా' 'ది మోస్ట్ వైలెంట్ మెన్%‌%% కాల్డ్ వన్ మ్యాన్.. ది మోస్ట్ వైలెంట్!!' అనే క్యాప్షన్స్ తో హీరో క్యారెక్టర్ ను పరిచయం చేసే ప్రయత్నం చేసాడు డైరెక్టర్ ప్రశాంత్. ఇక సలార్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలయింది. సలార్ యాక్షన్ ఎపిసోడ్లను ఫేమస్ యాక్షన్ డైరెక్టర్స్ అన్బుమణి అరివుమణిలు డిజైన్ చేసి తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్ ఫస్ట్ లుక్ పోస్టర్ టైటిల్స్ ఇప్పటికే ప్రేక్షకులలో అభిమానులలో ఆసక్తి పెంచేసాయి. అయితే సలార్ మూవీలో ఆరు పవర్ ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయని సమాచారం. అందులో ఫస్ట్ సీక్వెన్స్ షూట్ ప్రస్తుతం నడుస్తుంది. ఇక ప్రశాంత్ నీల్ తీసిన ఉగ్రమ్ కేజీఎఫ్ సినిమాలు




చూసి ప్రభాస్ ఫాన్స్ కూడా అదే రేంజిలో తమ హీరోను చూడాలని ఆశపడుతున్నారు. చూడాలి మరి ప్రశాంత్ ఎలా ప్లాన్ చేసాడో.. ఇక ఈ సినిమాలో ప్రభాస్ తో శృతిహాసన్ రొమాన్స్ చేయనుంది.

## మరో ఐటెం సాంగ్‌తో అదరగొట్టబోతున్న అనసూయ

జబర్దస్త్ యాంకర్ అనసూయ నటిగా వరుస సినిమాల్లో నటిస్తుంది. ఈమె ప్రధాన పాత్రలో నటించిన థ్యాంక్యూ బ్రదర్ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. ఆ సినిమా లో అనసూయ పాత్ర కు మరో సారి విమర్శకుల ప్రశంసలు దక్కడం ఖాయం అంటున్నారు. ఇటీవలే విడుదలైన థ్యాంక్యూ బ్రదర్ సినిమా ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇక ఆ సినిమా మాత్రమే కాకుండా అనసూయ ఇంకా పలు సినిమాలకు కమిట్ అయ్యింది.. అవుతూనే ఉంది. ఇటీవలే ఈమె చావు కబురు చల్లగా సినిమాలో ఐటెం సాంగ్ ను చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనసూయకు



ఐటెం సాంగ్ కొత్తేమి కాదు. ఇప్పటికే జబర్దస్త్ ఐటెం సాంగ్స్ లను చేసిన ఈ అమ్మడు ఖచ్చితంగా చావు కబురు చల్లగా సినిమాకు మాస్ మసాలా టచ్ ఇచ్చేలా అద్భుతమైన ఐటెం సాంగ్ చేయడం ఖాయం అంటున్నారు. ఆర్ ఎక్స్ 100 కార్తికేయ హీరోగా లావణ్య త్రిపాఠి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మాస్ ఆడియన్స్ ను ఆకట్టుకునేందుకు ఈ సినిమాలో ఐటెం సాంగ్ ను పెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈమధ్య కాలంలో బుల్లి తెరపై మరియు వెండి తెరపై స్టార్ గా దూసుకు పోతున్న అనసూయ అయితే ఖచ్చితంగా పాటకు యాప్ట్ అవుతుందనే ఉద్దేశ్యంతో ఆమెను ఎంపిక చేశారు. అల్లు అరవింద్ సమర్పణలో ఈ సినిమాను బన్నీ వాసు నిర్మిస్తున్న విషయం తెల్సిందే. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేసి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

## సాయి పల్లవి మరోసారి మైమరపించడం ఖాయం




ప్రేమమ్ సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సాయి పల్లవి తెలుగులో టాప్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. సాధారణంగా టాప్ హీరోయిన్స్ కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే ఓకే చెప్తారు. కాని సాయి పల్లవి మాత్రం అలా కాకుండా పాత్రకు ప్రాముఖ్యత ఉన్న సినిమాలకు ఓకే చెప్తూ వెళ్తుంది. త్వరలో సాయి పల్లవి రానాతో కలిసి నటించిన విరాట పర్వం సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సాయి పల్లవి లుక్ ను విడుదల చేసిన విరాట పర్వం యూనిట్ సభ్యులు సినిమాపై అంచనాలు మరింతగా పెంచేందుకు సాయి పల్లవి మరో పోస్టర్ ను విడుదల చేశారు. ఈ ఫొటోలో సాయి పల్లవి సింపుల్ గా లంగా ఓణి వేసుకుని సైకిల్ తొక్కుకుంటూ వస్తుంది. సాయి పల్లవి లుక్ చూస్తుంటే మరో సారి ఫిదా సినిమాలో భానుమతి మాదిరిగా మైమరపించడం ఖాయం అనిపిస్తుంది. ఫిదాసినిమా వచ్చిఇన్నాళ్లు అయినా కూడా ఇంకా సాయి పల్లవి పాత్రను ప్రేక్షకులు గుర్తు చేసుకుంటున్నారు. ఆ పాత్రను మరిపించే విధంగా ఈ సినిమాలో సాయి పల్లవి పాత్ర ఉంటుందని ఈ ఫొటో ను చూస్తుంటే అనిపిస్తుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు మరియు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాయి పల్లవి ఈ సినిమాతో పాటు ఇంకా పలు సినిమాల్లో కూడా నటిస్తుంది. వెబ్ సిరీస్ లపై కూడా ఈమె ఆసక్తి చూపిస్తోంది.

## పుష్ప విడుదల.. 'మహేష్'కు దారిలేకుండా చేస్తోందా??

టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. ప్రస్తుతం నటిస్తున్న పాన్ ఇండియా మూవీ పుష్ప విడుదల తేదీ ప్రకటించడంతో ఒక్కసారిగా ఇండస్ట్రీ ఆశ్చర్యపోయింది. పుష్ప నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ వారితో కలిసి బన్నీ సడన్ గా ప్రకటించడంతో ఇండస్ట్రీలోని మిగతా హీరోలను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది ఆగష్టు 13న అల్లు అర్జున్ పుష్ప విడుదల తేదీని లాక్ చేసేసాడు. ఈ సడన్ సర్ప్రైజ్ చూస్తుంటే టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబును దృష్టిలో పెట్టుకొని ఆ తేదీ ప్రకటించాడని ఇండస్ట్రీ వర్గాలలో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మహేష్ నటిస్తున్న చిత్రం సర్కారు వారి పాట. ఈ సినిమాను మహేష్ బాబు మొదటి నుండి ఆగష్టు ఫస్ట్ వారంలో విడుదల చేయాలనీ భావిస్తున్నాడట. అన్ని అనుకున్నట్లుగా సర్కారు వారి పాట మూవీ గతేడాది నవంబర్ లో ప్రారంభం అయ్యుంటే ఆగష్టు నెలలో రిలీజ్ అని అనుకున్నాడట. అయితే ఇప్పుడు అల్లు అర్జున్ ఆగష్టులో తన సినిమా లాక్ చేయడంతో వేరే ఆప్షన్స్ కనిపించడంలేదని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయినా మహేష్ బాబు జనవరి 25 2021వరకు సర్కారు షూట్ ప్రారంభించలేదు. కాబట్టి ఆగస్టు విడుదలకు మహేష్ సిద్ధం కావడం సాధ్యం కాదు. మహేష్ ఇంకా వేరే ఆప్షన్స్ చూసుకునే లోపల అల్లు అర్జున్ "పుష్ప" విడుదల తేదీ ప్రకటించాడు. ఆ విధంగా మహేష్ లాక్ అయిపోయినట్లు అనిపిస్తుంది. ఇక మహేష్ సర్కారు మూవీని సెప్టెంబర్ నెలలో ఫిక్స్ చేసుకోవాలి లేదంటే వచ్చే ఏడాది సంక్రాంతి అయితే ఇంకా బెటర్ అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే దసరా ఫెస్టివల్ రిలీజ్ రాజమౌళి ఆర్ఆర్ఆర్ మూవీని ఫిక్స్ చేసాడు. కాబట్టి మహేష్ కు ఛాయస్ లేదనిపిస్తుంది. ఇదివరకు 'అల వైకుంఠపురంలో' మూవీ టైంలో సరిలేరు నీకెవ్వరూ మూవీని ముందే విడుదల చేసి థియేటర్లు దొరకకుండా ఇబ్బందికి గురయ్యాడని గమనించి.. ఈసారి అల్లు అర్జున్ ముందే పుష్పను లాక్ చేసినట్లు సమాచారం. చూడాలి మరి మహేష్ ఇంకో డేట్ ఏదైనా ప్రకటిస్తాడేమో!

## శ్రుతి ప్రియుడు రొనాల్డినోలా ఉన్నాడంటూ..!

మాస్ మహారాజా రవితేజ.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లాంటి అగ్ర కథానాయకుల సరసన కంబ్యాక్ ని ఘనంగా ప్లాన్ చేసింది శ్రుతిహాసన్. క్రాక్ సంక్రాంతి బరిలో రిలీజై ఘనవిజయం అందుకుంది. శ్రుతికి ఇది పర్ఫెక్ట్ రీలాంచ్ అనే చెప్పాలి. వకీల్ సాబ్ సమ్మర్ లో రిలీజ్ కానుంది. తాజాగా శ్రుతి హాసన్ తన 35 వ పుట్టినరోజు సందర్భంగా బోయ్ ఫ్రెండ్ లుక్ ని రివీల్ చేయగా అది వైరల్ గా మారింది. మిడ్ నైట్ పార్టీలో అతగాడి హల్ చల్ గురించి ఆసక్తిగా ముచ్చటించుకుంటున్నారు. ఈ బర్త్ డే పార్టీలో తన స్నేహితురాలు తమన్నా భాటియా కూడా పాల్గొన్నారు. మిల్కీతో పాటు శ్రుతి సోదరి అక్షర హాసన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ పుట్టినరోజు వేళ తన ఇల్లుస్ట్రేటర్ ఆర్ట్ ను శ్రుతి బోయ్ ఫ్రెండ్ శంతను హజారిక షేర్ చేయగా అది మీడియాలో సెన్సేషన్ అయ్యింది. వెండి.. నలుపు .. బంగారు బెలూన్లు .. చాలా ప్రేమతో ఈ స్పెషల్ డేను జరుపుకున్నారు వీరంతా. రుచికరమైన చాక్లెట్ కేక్ ని కట్ చేశారు. ఇక తన పుట్టినరోజు వేళ కొత్త బోయ్ ఫ్రెండ్ తో ప్రత్యక్షమైన శ్రుతి గురించి వాడి వేడిగా చర్చ సాగుతోంది. శ్రుతి కొత్త బోయ్ ఫ్రెండ్ రొనాల్డినోలా.. బెక్ హాంలా హాట్ గా ఉన్నాడంటూ గాళ్స్ లో కామెంట్లు వినిపిస్తున్నాయ్. శంతను ఇండిపెండెంట్ ర్యాపర్.. ఇల్లుస్ట్రేటర్ గా కెరీర్ ని సాగిస్తున్నారు. శ్రుతికి మ్యూజిక్ బ్యాండ్ అభిరుచి ఉంది కాబట్టి చాలా కాలం నుంచి పరిచయం అని తెలిసింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com